
16లో...

## మావోయిస్టు రహిత తెలంగాణే లక్ష్యం

-డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

శుక్రవారం 16, డిసెంబర్ 2022 16 పేజీలు

# చరిత్రంతా చెరువుల ధ్వంసమే

- ఆంధ్రా సోదరుల కబంధ హస్తాల్లో చెరువులు... కాలువలు
- ఏదులాపురం చెరువు సాక్షిగా వెలుగు చూస్తున్న అక్రమాలు
- వాల్టా చట్టానికి సమాధి కట్టిన వలస వ్యాపారులు
- ప్రమాదం పొంచి ఉన్నా కళ్ళు తెరవని అధికారులు



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఖమ్మం రూరల్ మండలంలో చెరువులు ఆనవాళ్ళు కోల్పోతున్నాయి. కాలువలు కంటికి కనిపించకుండా పోతున్నాయి. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వెంచర్ల పేరుతో హారతి కర్పూరమవుతున్నాయి. బతుకుదెరువు కోసం వచ్చిన ఆంధ్రా సోదరులను ఆదరించిన పాపానికి ఊళ్ళకు ఊళ్లే మునగబోతున్నాయి. ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లు పాలకులను మచ్చిక చేసుకోవడంలో ఆరితేరిన ఈ వలస వ్యాపారులు రూరల్‌లో చెరువులను.. ప్రభుత్వ భూములను ఫలహారంగా చేసుకున్నారు. తిన్నింటి వాసాలు లెక్కబెట్టినట్లుగా వ్యాపార అభివృద్ధికి సహకరించిన ప్రాంతాన్నే నిండా ముంచేశారు. చెరువుల కబ్జాలు, కాలువలపై వెంచర్లు.. వెరసి రూరల్‌కు వరద ముంపును తెచ్చిపెట్టారు.

2 లో..

## కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో
# స్వల్ప భూకంపం

### భయాందోళనలో ప్రజలు

కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త: జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో గురువారం మధ్యాహ్నం 2.10 గంటల సమయంలో స్వల్ప భూకంపం వచ్చింది. రెండు సెకన్ల పాటు భూమి కంపించిన ఘటన కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో సంభవించింది. ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చే లోపే ఆగిపోయింది. దీంతో జిల్లా వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రాజెక్టులు, రైల్వే నిర్మాణాలకు కేటాయించిన భూములను మ్యుటేషన్ చేయాలి : కలెక్టర్


16లో...

## పంచాయతీ నిధుల ఖర్చుకి..
# క్రమ పద్ధతి కావాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ నిధులను ఇతర శాఖలద్వారా ఖర్చు చేయాల్సిన సందర్భాల్లో కలెక్టర్ అనుమతి అనివార్యమని సీరియర్ ఆఫీసర్లు చెబుతున్నారు. అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో ప్రస్తుతం చర్చనీయాంశమైన "ఆక్రమణల తొలగింపు" ప్రక్రియ నేపథ్యంలో ఇప్పుడు అనేక ధర్మసందేహాలు కలుగుతున్నాయి. అసలు ప్రొసీజర్ ఏమిటనే ఆసక్తి పెరుగుతున్నది. పంచాయతీలోని ఉద్యోగుల నీతి-నిబద్ధతగురించి ఎవ్వరూ సందేహించడం లేదు. ఆమాట కొస్తే "అవినీతి"కి "అక్రమానికి" చాలా తేడా ఉందనే




విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లే. ఈ రెండు పదాలూ వేరువేరు. అక్రమమనేది అవగాహన లేకుండా జరిగేది. అది దిద్దుబాటు చేసుకోలేనంత నేరమూ కాదు. కానీ అవినీతి మాత్రం శిక్షార్హం. ఐతే ఈ పంచాయతీ పరిధిలో జరిపిన ఖర్చుల లావాదేవీల విషయంలోనూ క్రమపద్ధతి 2లో...

**అవసరమైతే కలెక్టర్ అనుమతి కోరాలి**

**ఇంజనీరింగ్ విభాగాలు అడ్డగోలు ఎంబిలు చేయరాదు**

# చరిత్రంతా చెరువుల ధ్వంసమే

**(మొదటి పేజీ తరువాయి..)**

బతకడానికి వచ్చారో... బతుకుల్లో నిప్పులు పోయటానికి వచ్చారో గాని ఖమ్మం రూరల్‌లో ఆంధ్రా సోదరుల భూ వ్యాపారం ఓ ఎత్తుగడలో భాగంగా కనిపిస్తోంది. పల్లెలకు తల్లి లాంటి చెరువులనే చెరబడుతూ రైతులు కంచంలో మట్టిని కొటుతున్న వీరి వ్యవహార శైలిని గత, ప్రస్తుత పాలకులు గమనించకపోవడం జిల్లాకు శాపంగా మారింది. సామాన్య మెకానిక్‌లుగా ఇక్కడ అడుగుపెట్టిన ఈ వలసవాదులు రియల్ ఎస్టేట్ రంగంలో అందనంత ఎత్తు ఎదిగిపోగా గత 15 ఏళ్లుగా వారు వేసిన వెంచర్లన్నీ చెరువులు, వాగులు, ప్రభుత్వ భూములే టార్గెట్‌గా ఉండడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ భూముల అక్రమాలపై గతంలో అన్నపై ఆరోపణలుండగా తాజాగా తమ్ముడి కబ్జా భాగోతాలు వెలుగుచూస్తున్నాయి. ప్రస్తుతం సదరు సోదరులు నిర్వహించే వెంచర్లపై కూడా చాలా అరోపణలున్నాయి. 99 ఎకరాల ఏదులాపురం చెరువు 75 ఎకరాలకు కుదించుకుపోవడం వెనుక సదరు వలన వ్యాపారి దుస్సాహసం వెలుగు చూడగా ఖమ్మం రూరల్‌లో నాలుగు కాలువలను మింగేడనడానికి రూరల్‌లో వర్షం పడితే నిండా మునుగుతున్న ఏదులాపురం పరిసర ప్రాంతాలే నిలువెత్తు సాక్ష్యమవుతున్నాయి. తమకున్న రాజకీయ సంబంధాలతో వాల్టా చట్టానికి సమాధి కడుతూ అధికారులను బెదిరించడం ద్వారా అడ్డదారిలో వెంచర్లు ఏర్పాటు చేయగా అభంశుభం తెలియని కొనుగోలుదారులు ఆ ప్లాట్లను కొనుగోలు చేసి కొన్ని చోట్ల ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. ఫలితంగా ఏదూపురం చెరువు శిఖంతో పాటు అలుగు కాలువ, రెడ్డిపల్లి, బారుగూడెం ఎన్‌ఎస్‌పి కాలువలను పూర్తిగా ఆక్రమించేశారు. 40 అడుగుల కాలువను 15 అడుగులకు నెట్టుకొచ్చారు. ఇలా పదుల సంఖ్యలో ఎన్‌ఎస్‌పి వరద కాలువలే వేదికగా ఎడాపెడా వెంచర్లు ప్రారంభించగా అధికారులు ఎంచక్కా ఎన్‌ఓసితో పాటు అనుమతులు కూడా జారీ చేశారు. ఈ విషయమై ఖమ్మం రూరల్‌లో మునకపై ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్‌కు సైతం స్థానిక అధికారులు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది. చెన్నై, హైదరాబాద్, వరంగల్ మునకను దృష్టిలో పెట్టుకొని చెరువులు, కాలువలపై నిర్మాణాలను అధికార యంత్రాంగం నిర్ధాక్షిణంగా తొలగించగా ఖమ్మం రూరల్‌లో మాత్రం అటువైపుగా అడుగులు పడటం లేదు. ఏదులాపురం చెరువులో 25 ఎకరాల భూమి మాయమైన శ్రీరాంనగర్, రెడ్డిపల్లి, బారుగూడెం, సింహాద్రినగర్, వాయుపుత్రనగర్ కాలువలపై కండ్లకు కట్టినట్లుగా నిర్మాణాలు కనిపిస్తున్నా తొలగించడానికి అధికారులు సాహసించకపోగా, కనీసం సమగ్ర సర్వేకు కూడా పూనుకోకపోవడం రూరల్ ప్రజల పాలిట శాపంగా మారింది.



**ఇటీవల ప్రభుత్వం జారీ చసిన నోటీసులు**

**చేరదీస్తే చేటు :**

బతుకుదెరువులో భాగంగా జిల్లాకు వచ్చిన ఈ వలస సోదరులను అక్కున చేర్చుకున్న వారిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నారు. అయితే వారి బొమ్మును ముందుపెట్టుకొని చెరువులను, ప్రభుత్వ భూములను చెరబడతారని ఊహించని పలువురు రాజకీయ ప్రముఖులు ప్రస్తుతం వారి పుణ్యమా అని ప్రజల నోళ్ళల్లో నానుతున్నారు. గతంలో జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్న ఓ ప్రముఖ నేతతో సన్నిహిత సంబంధాలు నెరపడం ద్వారా ఆయనకు తెలియకుండానే ఆయన పేరుతో అధికారులను హడలెత్తించి దొడ్డిదారిన వెంచర్లకు అనుమతులు పొందారు. తమ కబ్జా బాగోతాలను అడ్డుకున్న పాపానికి తమకున్న పలుకుబడితో ఓ ఈఓఆర్డీని ప్రాధాన్యం లేని చోటుకు పంపించేశారు. అది అలా ఉండగా ప్రస్తుతం జిల్లా రాజకీయ పరిణామాలన్నీ మారడంతో తక్షణమే మరో కీలకనేత జపం అందుకున్నారు. అయితే తెలంగాణ అస్థిత్వానికి ఆయువుగా ఉన్న చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఎక్కువశాతం వీరి వెంచర్లలోనే కలిసిపోయాయని తెలియని సదరు రాజకీయ ప్రముఖులు



ఈ ప్రబుద్ధుల సాక్షిగా ప్రజల్లో పలచనవుతున్నారు.

**నోటీసులతో సరి :**

ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం చెరువు శిఖంతో పాటు వరద కాలువలు, ఎన్‌ఎస్‌పి కాలువల కబ్జాలపై అధికారుల్లో కాస్త కదలిక వచ్చింది. ఇరిగేషన్ శాఖ నుండి ఈ ఏడాది ఏప్రిల్ 16న కాలువలపై నిర్మితమైన కట్టడాలకు నోటీసులు కూడా జారీ చేశారు. అయితే ఆ తర్వాత అధికారులు ఆ ముచ్చటే మరిచారు. ఫలితంగా రూరల్ చెరువు శిఖం భూములతో పాటు కాలువలు, గుట్టలు సదరు వరుస సోదరుల ఖాతాలో కలిసిపోతూనే ఉన్నాయి. ప్రభుత్వ భూముల కబ్జా మాటలు ఏలా ఉన్నా కాలువలను సైతం వదలకపోవడంతో రానున్న వరద ముప్పును జిల్లా అధికార యంత్రాంగం ఏవిధంగా సమర్ధించుకుంటుదో వేచిచూడాల్సి ఉంది.

# మావోయిస్టు రహిత తెలంగాణే పోలీసుల లక్ష్యం

**-డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి**

చర్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు భద్రాద్రికొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లాల పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హైద్రాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా పోలీసు హెడ్‌క్వార్టర్స్ హేమచంద్రాపురం చేరుకున్న డీజీపీకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనాన్ని స్వీకరించిన డీజీపీ నూతనంగా తయారుచేసిన క్రీడామైదానం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. డీజీపీతో పాటు అడిషనల్ డీజీపీ గ్రేహౌండ్స్ శ్రీనివాసరెడ్డి, నార్త్ జోన్ అడిషనల్ డీజీపీ నాగిరెడ్డి, సీఆర్పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ మహేష్‌చంద్ర లడ్డా, ఎస్ఐబీ ఆపరేషన్స్ ఛీఫ్ ప్రభాకర్‌రావులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చడమే రాష్ట్ర పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఇందులో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లాల పోలీసు అధికారుల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. తెలంగాణ -ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పనిచేసే పోలీసు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, అక్కడ ప్రజల సహకారంతో మావోయిస్టు వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. సీఆర్పీఎఫ్ పోలీసులతో సమన్వయం పాటిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల కదలికలపై సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తెలంగాణలోకి నిషేధిత మావోయిస్టులు ప్రవేశించకుండా అరికట్టడంలో ఈ రెండు జిల్లాల పోలీసు అదికారులు, సిబ్బంది సఫలీకృతం అవుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మారుమూల గ్రామాల ప్రజలకు కూడా అందేవిదంగా విద్య, వైద్యం, రోడ్లు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా



పోలీసులు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. నేరరహిత తెలంగాణ సమాజాన్ని నిర్మించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రూ.10లక్షల సీసీ కెమెరాలను అనుసందానం చేస్తూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా నేరాలను అదుపు చేయడం నేరస్తులను త్వరితగతిన పట్టుకోవడం పోలీసులకు సులభంగా మారిందని అన్నారు. నేర రహిత సమాజాన్ని నిర్మించి రాష్ట్రానికి ఇతర దేశాల నుండి అత్యధిక పెట్టుబడులను, అంతర్జాతీయ కంపెనీలను సాధించి మన భావితరాలకు ఉద్యోగ అవకాశాలను, ఆదాయ వనరులు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. అనంతరం ఇరుజిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ పోలీసులు సాధిస్తున్న విజయాలతో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచామని అన్నారు. ఈ సమావవేశంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ, ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్, కొత్తగూడెం ఓఎస్‌డీ మనోహర్, ములుగు ఓఎస్‌డీ గౌస్ అలాం, అడిషనల్ ఎస్పీ శోభన్‌కుమార్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, ములుగు ఏఎస్పీ అశోక్‌కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సుధీర్ కే.కేకర్, సీఆర్పీఎఫ్ కమాండెట్లు ప్రశాంత్‌ధర్, సంజీవ్‌కుమార్, సిక్ష్స్ టిఎస్ఎఎస్పీ బెటాలియన్ కమాండెంట్ రమణారెడ్డి, డీఎస్పీలు వెంకటేశ్వరబాబు, రమణామూర్తి, సత్యనారాయణ, జిల్లాలోని ఇతర పోలీసు అధికారులు, రెండు జిల్లాల స్పెషల్‌పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిఎఫ్‌యుఐడి పనులు ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పనులకు కావల్సిన జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమిత స్థలాలను త్వరితగతిన స్వాధీన పర్చుకోవాలన్నారు. అట్లే యాదవనగర్‌లోని ఖాళీ స్థలంలో వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనం చేపట్టాలన్నారు. అనంతరం వివేకానంద విగ్రహం, మథర్ థెరిస్సా విగ్రహం వద్ద అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, డిఈ ఉపేందర్, ఈఈ రంజిత్, తహశీల్ధార్ నాగభవాని, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల ఖర్చుకి క్రమ పద్ధతి కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పాటించాలనే ఒక్క అంశంమీద మాత్రమే ప్రభాతవార్త కధనాలను అందిస్తున్నది. ఈ చర్చ ఏదో ఒక ఉద్యోగి గురించి కాదు. పలు ప్రభుత్వాంగాల మధ్యన పాలనాపరమైన విధివిధానాలెలా ఉంటాయనేదానిపై సదవగాహన కలిగించడం ఇక్కడ ప్రధానోద్దేశ్యం.

**గతంలో ఏం జరిగింది ??**

సరిగా ఇలాంటి సందర్భంలోనే జూలూరుపాడులో ప్రొసీజర్‌ని ఏవిధంగా అనుసరించారో సింహావలోకనం చేసుకోవాలి. ఇదివరలో 30రోజుల ప్రణాళిక అనే కార్యక్రమం కొనసాగుతున్నప్పుడు ఈ జూలూరుపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్అండ్‌బి లిమిట్స్‌లో పడ్డ గోతులను(ఎక్స్‌టెన్షన్ కూడా) పూడ్చాల్సి వచ్చింది. పంచాయతీ నుంచి నిధులను తీసి.., రహదారులు భవనాల శాఖ ఆధీనంలోని పనులకు వాటిని కేటాయించేందుకు సాంకేతిక అవరోధం ఏర్పడింది. నాటి కలెక్టర్ రజిత్‌కుమార్‌షైనీ ఈ ప్రత్యేక పనికోసం ఆర్డర్ ఇచ్చారట. గ్రామ పంచాయతీ నిధులను ఇతర శాఖల పరిధిలోని పనులకు వినియోగించేందుకు ఆయన నుంచి ఇలా అనుమతి పొందితేతప్ప.., పని పూర్తికాలేదు. అంతే కాదు., ఈ ఆదేశాల ప్రకారం, పంచాయతీ నిధులను ముందుగా, ఎవరైతే ఎగ్జిక్యూట్ చేస్తున్నారో ఆ విభాగపు ఇంజనీరింగ్ వారి అకౌంట్లకు బదలాయించడం, తద్వారా ఖర్చు చేయడం అనివార్యం. పైగా ఈ ఖర్చు రూ.10లక్షలు దాటితే, విధిగా టెండర్ ప్రక్రియకు వెళ్ళాలి. లేదా రెండేసి లక్షల బిట్లు కింద నామినేషన్ పనులు చేసినా, అందుకు స్పష్టమైన గ్రామ పంచాయతీ పాలకమండలి తీర్మానం చేయాలి. ఈ ప్రొసీజర్‌ని అనుసరించకుండా, ముందుకు వెళితే అనేక న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సివస్తుంది. పంచాయతీ లెవెల్ ఆఫీసర్లు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని చాలామంది అధికారులు చెబుతున్నారు.

# కేటికే 6వ గనిలోకి దిగిన మైనింగ్ అధికారులు

**కోల్‌బెల్ట్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలోకి దిగి పనిస్థలాలను గురువారం మైనింగ్ శాఖ అధికారులు పరిశీలించారు. డిఎంఎస్ మెకానిక్ సుధీర్ బైసారియా ఆద్వర్యంలో అధికారులు సర్ఫేస్ హాలర్‌ను పరిశీలన చేసి మ్యాన్ రైడింగ్ పనితీరును అడిగి తెలుసకున్నారు. అండర్‌గ్రౌండ్‌లోనికి దిగి 1 సీం పనిస్థలాల వద్ద పని చేస్తున్న ఎస్‌డిఎల్ యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణ సూత్రాలను పాటిస్తున్న వైనంను పరిశీలించగా మైనింగ్ అధికారి వెంట ఎస్ఓటుజిఎం వెంకటయ్య, డీజీఎం రమేష్‌బాబు, ఏజంట్ వెంకటేశ్వర్‌రావు, మేనేజర్ రామ్ భరోస్ మొహతో, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, ఫిట్ ఇంజనీర్ అరుణ్‌కుమార్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులు ఉన్నారు.

# ల్యాప్‌టాప్‌లను అప్పగించిన రైల్వే పోలీసులు



**మధిర, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** శాతవాహన ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు మరిచిపోయిన ల్యాప్‌టాప్‌లను రైల్వే జీఆర్పి పోలీసులు తిరిగి అప్పగించారు. గురువారం ఎర్రుపాలెం మండలంకి చెందిన డి రామకృష్ణ అనే వ్యక్తి కుటుంబంతో సహా సికింద్రాబాద్ నుండి మధిరకు శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించి చేరుకున్నారు. లగేజిని దింపే క్రమంలో రెండు ల్యాప్‌టాప్‌లను ఉంచిన బ్యాగును మర్చిపోయారు. ట్రైన్ కదిలి వెళ్ళిపోయిన తర్వాత గుర్తించిన అతను మధిర జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన స్టేషన్ ఇన్‌చార్జీ వేణుగోపాల్‌రెడ్డి,కానిస్టేబుల్, రైల్వే టెలిఫోన్ సేవల ఆధారంగా రైల్వేలోని ప్యాంటీ కార్ సిబ్బందికి విషయాన్ని తెలియజేసి సదరు ల్యాప్‌టాప్ లను స్వాదీనం చేసుకున్నారు. వీటిని సాయంత్రం తిరిగి రామకృష్ణకు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. తమ ల్యాప్‌టాప్‌లను తిరిగి తనకు అందజేయడం పట్ల రైల్వే పోలీసులకు, రైల్వే యంత్రాగానికి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ రవిచంద్ సేవలు అభినందనీయం



**గుండాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** డాక్టర్ రవిచంద్ చేసిన సేవలు అభినందనీయమని భవిష్యత్తులో మరింత ముందుకువెళ్ళి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సిబ్బంది అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో తోటి సిబ్బంది పాల్గొన్నారు. ఉన్నత చదువుల నిమిత్తం వెళుతున్న డాక్టర్ రవిచంద్‌కు సిబ్బంది అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిచంద్‌కు పూలమాలలు వేసి పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మండలంలో వైద్యసేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కరోనా సమయంలో ఈ మారుమూల ప్రాంతంలో స్థానికంగా ఉంటూ వృత్తికే ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అవగాహనకల్పిస్తూ రెండు పర్యాయాలు కరోనాబారినపడినా స్థానికంగానే ఉంటూ ఎన్నోసేవలందించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో రమేశ్, భువనేశ్వరి, అరుణ, ధన, గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, ప్రవీణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు



**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ఎంజేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భారత స్కౌట్స్ నేతాజి గ్రూప్ 9మంది విద్యార్థులతో కలిసి స్కౌట్ మాస్టర్ జి.రఘుకుమార్ పాల్గొన్నారు.జిల్లా స్థాయి ఇన్స్‌ఫైర్ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్ మాథ్స్ పర్యావరణ ప్రదర్శన ఇన్స్‌ఫైరును ఖమ్మం సెంట్ జోసఫ్ స్కూల్‌లో నిర్వహిస్తుండడంతో దాని నిర్వహణలో భారత్ స్కౌట్, గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.3రోజులుగా క్యాంపులో ముచ్చర్ల పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రమశిక్షణతో సందర్శకులను క్యూలైన్‌లో చూస్తూ, ప్రదర్శనను తిలకించడంలో సహకారాలను అందించారు.భారత స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు కె.హర్షవర్ధన్, ఎస్.రామ్‌చరణ్, కె.వరుణ్, యు.వినయ్, వి.రామ్, జె.ఆకాష్, జి.దుర్గేష్, కె.దిలీప్‌కుమార్, విద్యార్థులతో స్కౌట్స్ మాస్టర్ జి.రఘుకుమార్ పాల్గొన్నారు.భారత స్కౌట్స్ గైడ్స్ విద్యార్థుల సేవలను జిల్లా విద్యాధికారి, సామినేని సత్యనరాయణ, జిల్లా క్యాంప్ ఇన్‌చార్జీ పెసర ప్రభాకర్‌రెడ్డి, పీడీ నర్సింహరెడ్డి విద్యార్థుల సేవలను ప్రశంసించారు.జిల్లా సైన్స్ అధికారి సైదులు, విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు.భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలను పాఠశాల ప్రదానోపాధ్యాయులు కామేశ్వరరావు, ఉపాధ్యాయులు స్కౌట్స్ పాఠశాల కమిషనర్ పెసర ప్రభాకర్‌రెడ్డి, వీరి సేవలను ప్రశంసించారు.గైడ్స్ ఉపాధ్యాయుడు రఘుకుమార్ మాట్లాడుతూ....విద్యార్థి దశలోనే క్రమ శిక్షణ అలవర్చితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చెరుతారని తెలిపారు.తల్లిదండ్రులు విద్యార్థులకు విలువతో కూడిన విద్యాబుద్ధులను నేర్పాలని తెలిపారు.ముచ్చర్ల స్కౌట్ విద్యార్థులు ఇటీవలే మెగా హెల్త్ క్యాంప్‌లో పాల్గొని అందరి ప్రశంశలు అందుకొన్న సంగతి తెలిసిందే.అదే విధంగా ఇద్దరు విద్యార్థులు అనేక క్యాంప్‌లలో పాల్గొని జాతీయ స్థాయికి సెలెక్ట్ అయిన విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గుర్తు చేసి ప్రశంసించారు.

## నేడు 13వ,వార్షిక మహోత్సవానికి సర్వం సిద్ధం

**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాలయేసు దేవాలయం ముస్తాబైంది.శుక్రవారం దేవాలయం 13వ,వార్షికోత్సవ వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.మహోత్సవ వేడుకల్లో రమణగుట్ట విచారణ గురువులు రెవ.ఫా. గోవశౌరీ, మిట్టపల్లి విచారణ గురువులు రెవ.ఫా.జోజి, వైరా శాంతినగర్ విచారణ గురువులు రెవ.ఫా. జ్వాన్నేసులు పాల్గొని వేడుకల విశిష్టతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్య పరుస్తారని కొత్త లింగాల విచారణ గురువులు రెవ.ఫా. మరియో తెలిపారు.రజిత జూబ్లీ గురువులు, ఇతర గురువులు, స్త్రీలు, క్రైస్తవ సోదరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన గురువారం కోరారు.వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వెల్లడించారు.

## శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకులు ఎస్.ఎల్.ఎస్.మినీహైడల్‌ప్రాజెక్టు యాజమాన్యం కుటుంబసభ్యులతో కలిసి బాబా వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వి.టి.వి.రమణారావు, కెల్లా శేఖర్, కెల్లా వేణుగోపాల్, ప్రకాష్, బైరెడ్డి జయవెంకటరమణ, బైరెడ్డి సీతారామారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అఖిలభారత కిసాన్ సభకు దుమ్ముగూడెం ప్రతినిధులు హాజరు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



కేరళరాష్ట్రం త్రిశూర్‌లో జరిగే అఖిల భారత కిసాన్ 30వ జాతీయ మహాసభకు సీపీయం పార్టీ అనుబంధం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యలమంచి వంశీకృష్ణ, అన్నవరపు సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ నెల 13 నుండి 16 వరకు జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా వెళ్ళి వారు హాజరయ్యారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జాతీయ మహాసభల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా అద్యక్షుడు వంశీకృష్ణ ప్రభాతవార్తకు తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## గనిలో ట్రేడ్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కోయగూడెం ఉపరితల గనిలో 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా వివిధ విభాగాల ఉద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగులకు నిర్వహించిన ట్రేడ్ టెస్ట్‌లో గెలుపొందిన వారికి ఇల్లందు ఏరియా జీయం ఎం. షాలెం రాజు బహుమతులను గురువారం అందజేశారు. ప్రతి ఉద్యోగి భద్రతాపరంగా తమ విధులపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని, తమ వృతి నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. సంస్థ నిర్ధేశిస్తున్న లక్ష్యాలను భద్రతతో కూడిన ఉత్పత్తితో అధిగమిస్తున్న ఉద్యోగులను, అధికారును అభినందించారు. కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సేఫ్టీ అఫిసర్ పి. శ్రీనివాసు, ప్రాజెక్టు అధికారి యన్.వి. ఆర్ ప్రహాలాద్, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్టు ఇంజనీర్ శివ శంకర్, సేఫ్టీ ఆఫిసర్ కె.ఎస్. ఎన్ రాజు, పర్సనల్ అధికారి కృష్ణ, గుర్తింపు సంఘం ఉపాద్యాక్షులు ఎస్. రంగనాథం, ఫిట్ కార్యదర్శి ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

**ఎర్రుపాలెం,డిసెంబర్ 15, ప్రభాతవార్త :**



బైక్ అదుపుతప్పి యువకుడు మృతి చెందటంతో పాటుగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఈ నెల 14న జరిగింది. ఏఎస్ఐ గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేష్ రాష్ట్రం పెనుగంచిప్రోలుకి చెందిన ఇద్దరు వ్యక్తులు బుధవారం రాత్రి 9గంటల సమయంలో మైలవరం వెళ్ళి వసూనత వెంకటాపురం జమలాపురం గ్రామాల మధ్యలో బైక్ అదుపుతప్పి పడిపోవటంతో అదే రహదారిపై వెలుతున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకొని వారిని అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారిలో బల్గూరి సగర్ (26) తండ్రి శివ అనే యువకుడు బుధవరం రాత్రి మృతి చెందాడు. తన్నీరు గోపినాథ్ (28) తండ్రి సాంబయ్య అనే వ్యక్తిని డాక్టర్ సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. వారి తండ్రులు శివ, సాంబయ్యల ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి ధర్యాపునత చేస్తున్నట్లు ఎస్సై మేడ ప్రసాద్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆంధ్రకేసరినగర్ కాలనీ గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన కారు ప్రమాదంలో చర్ల గ్రామానికి చెందిన కొవ్వూరి రాజశేఖర్ (54) అనే వ్యక్తి మృతిచెందాడు. మృతుడు తన బంధువుల ఇంటికి శుభకార్యానికి భద్రాచలం వెళ్ళారు. తిరిగి చర్ల వస్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు టిఎస్04ఈఏ8886 అనే కారు మార్గమధ్యలో దుమ్ముగూడెం మండలం ఆంధ్రకేసరినగర్ కాలనీ గ్రామశివారులో కారు అదుపు తప్పి చెట్టు ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కొవ్వూరి రాజశేఖర్ అక్కడిక్కడే మృతిచెందగా అతని భార్య శ్రీలతకు తీవ్రగాయాలయ్యాయి. తీవ్రగాయాలపాలైన శ్రీలతను 108 ద్వారా భద్రాచలం తరలించారు. మృతుడు రాజశేఖర్ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు. మృతుడి తోడల్లుడు గోవిందరెడ్డి ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో, తహసిల్దార్

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలంలో జనవరి 1,2వ తేదీలలో జరిగే ముక్కోటి, తెప్పోత్సవం మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రత్యేక ఏర్పాటు, ఈ యేడు పెద్ద ఎత్తున భక్తులు వస్తారనే అంచనాతో భద్రాచలంలో సకల ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారిణి రత్న కళ్యాణి, భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌లు రామ భక్తుల రాకకై వారి వాహనాలకు పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకెవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. పార్కింగ్ ప్రాంతాలుగా ఐదింటిని గుర్తించారు. బ్రిడ్జి పాయింట్లు రెండు, మిధిలా స్టేడియం వెనుక మరొకటి, మార్కెట్ యార్డ్‌లో ఒకటి, కొత్త మార్కెట్ మరొకటి, కూనవరం రోడ్డులో ఒకటి ఇలా వాహనాల పార్కింగ్‌కు మొత్తం ఐదిటిని గుర్తించినట్లు తెలియజేశారు.

## వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమ్‌పురం కాలనీకి చెందిన కేసుపాక వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నేత బట్ట మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట విజయ్‌గాంధీ నగదు రూపంలో ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక వార్డు సభ్యులు డేగల ధర్మయ్య, స్థానిక యూత్ ఐకాన్ భజన ప్రసాద్, సారధి, హరీష్ యాదవ్, వెంకీ, మహేష్, అజయ్, జంపన్న, సాయి, వంశి పాల్గొన్నారు.

## దీక్షలు పూర్తిచేసుకుని శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో అయ్యప్ప మాల ధారణ వేసుకున్న స్వాములు దీక్ష పూర్తి చేసుకొని గురువారం మధ్యాహ్నం శబరిమల యాత్రకు బయలుదేరారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో 41 రోజులపాటు ప్రత్యేక శ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్పను స్మర్మించుకుంటూ పవిత్రమైన దీక్షను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా దీక్షను ముగించుకొని శబరిమల తీర్థయాత్రలకు ఇరుముళ్ళు నెత్తిన ఎత్తుకొని గ్రామ పురవీధులలో పాదయాత్రగా ఊరేగింపు నిర్వహించారు. స్వామి, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వీరయ్య మాట్లాడుతూ.. కూలీలు చేసుకొని సంపాదించిన డబ్బులతో, అప్పు చొప్పులు చేసి ఆడపిల్లల పెళ్లిలు చేసిన కుటుంబాలకు ఈ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆలస్యం చేయకుండా వెంటనే బ్యాంకులలో జమ చేసుకొని తద్వారా వారి అవసరాలు తీర్చుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచల తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, వారి సిబ్బంది,



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేస్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చించరేల రవికుమార్, ఎక్స్ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరేళ్ళ వెంకటేష్, రాసమల్ల రాము, రాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలి

సారపాక, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలో గోదావరి నది వరద ముంపు బాధితులు ఈనెల 18న సారపాకలో ప్రజా ప్రదర్శన అనంతరం గోదావరి నదిలో జల దీక్ష చేయనున్నట్లు గోదావరి నది వరద ముంపు బాధితుల పోరాట కమిటి, నిరుపేదలకు గృహకల్ప సాధన కమిటి తెలిపారు. మండల పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వరద బాధితుల డిమాండ్లను తక్షణమే పరిశీలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 17న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని సారపాక, కృష్ణసాగర్ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలో




ఇండ్లులేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ భూములల్లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ, ఫారెస్టు భూముల మధ్య హద్దులను నిర్ణయించాలని, స్వంత ఇంటి స్థలాలున్న వారికి రూ.3 లక్షలు గృహనిర్మాణానికి ఆర్థిక మద్దతుతో 120 రోజులుగా ఇంటి స్థలాల కోసం వరద బాధితులు, ఇతర పేదలు చేస్తున్న సారపాక, మణుగూరు క్రాస్ రోడ్డులో నిరవధిక నిరసన దీక్షక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు హుక్లా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెదగొని ఆదిలక్ష్మి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పొన్నంచంద్, జక్కం కొండలరావు, వరద బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుపేదల గృహ కల్ప సాధన కమిటీ అధ్యక్షులు కొండపనేని కృష్ణయ్య, వరద బాధితులు పాల్గొన్నారు.

# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**-120 మంది పాస్టర్లకు**

**నూతన వస్త్రాలు, బైబిల్స్ అందజేత**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

హైదరాబాద్‌కు చెందిన షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో గల సీయోను ప్రార్థనా మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్, కుక్కునూరు, వేలేరుపాడు, భద్రాచలం, ఎటపాక, విఆర్‌పురం, కూనవరం మండలాలకు చెందిన 120 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ.2 లక్షల విలువ గల నూతన పట్టువస్త్రాలు, నూతన బైబిల్‌లను పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ మోజెస్ ములక




మాట్లాడుతూ.. క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని, క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించుటతో పాటు తమకున్న దాన్ని ఇతరులకు పంచడమేనని ఆయన అన్నారు. దేశాన్ని, రాష్ట్రాలను పరిపాలిస్తున్న పాలకుల కోసం, అధికారుల కోసం క్రైస్తవులు ప్రార్థనలు చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనలను చేశారు. అదేవిధంగా షిలోహు మినిస్ట్రీస్ వ్యవ్యస్థాపకులు మోజెస్ ములకతల్లి పుష్పమ్మ 83వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్థన సమావేశానికి స్థానిక సంఘ కాపరీ పాస్టర్ డి.పెద్దారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్, పాస్టర్ టి.జాషువా, బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక, ప్రేమ్‌కుమార్, రత్న లీలా, షాలేమ్ రాజ్, దేవారాజ్, మండలాల పాస్టర్ల టీం లీడర్లు డి.పెద్దారావు, కృపారత్నం, యాకోబు, సతీష్, టీ.ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలను పరిశీలించిన డిఎం అండ్ హెచ్‌వో డా.శిరీష

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం, పర్ణశాల పీహెచ్‌సీలను డిఎం అండ్ హెచ్‌వో డా.శిరీష గురువారం పరిశీలించారు. పిహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకన్నారు. గర్భిణీ స్త్రీలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్‌లను ప్రత్యేక గదిలో ఉంచాలని ఆమె సిబ్బందికి తెలిపారు. న్యూట్రిషన్ కిట్‌లు ఉన్న గదిని ఆమె పరిశీలించారు. పీహెచ్‌సీకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆమె సిబ్బందికి



తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.బాలాజీనాయక్, హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీ కార్మికులకు వేతన ఒప్పందం అమలు చేయాలి

*మధిర,డిసెంబర్ 15, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై గోడౌన్‌లో పనిచేస్తున్న హమాలీ కర్మికులకు వేతన ఒప్పందం అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వేతన ఒప్పందములు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14 నుండి కార్మికులు నిరవధిక సమ్మె చేయటం జరుగుతున్నదని అన్నారు. హమాలి కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన మాట్లాడుతూ.... 2022 జనవరి నుండి అమలు కావాల్సిన సివిల్ సప్లై హమాలి వేతనాలను ఈ సంవత్సరం ఆగస్టులో ఒప్పందం కుదిరిందని, జనవరి నుంచి పెరిగిన వేతన బకాయిలను అమలు చేయవలసి ఉందన్నారు. అలాగే కొత్త వేతనం కూడా అమలు చేయాలి ఉన్నదని కానీ నేటి వరకు బకాయిలు ఇవ్వకపోగా, కుదిరిన వేతన ఒప్పందాన్ని కూడా సంబంధిత అధకిఆరులు అమలు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని అన్నారు. అనేకసార్లు సివిల్ సప్లై కమిషనర్‌ని కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. బకాయిలు, కొత్త వేతనం అమలుకు సంబంధించిన జీవోను నేటికి విడుదల చేయకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు, పీఆర్సీ ప్రకారం 30శాతం పిట్మెంట్ అమలు చేసింది. కానీ రోజు శ్రమ చేసే హమాలీ, మూట మోసి గ్రమ, గ్రామాలకు ఆహార ధాన్యాలను సప్లై చేస్తున్న ఈ శ్రమజీవులకు పెంచాల్సిన వేతనాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. తక్షణమే జీవో విడుదల చేసే బకాయిలతో సహా కొతనత వేతనాలను అమలు చేయాలని, సివిల్ సప్లై గోడౌన్‌లో పనిచేసునతన్న కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ పొకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు ఖమ్మం జిల్ల కార్యవర్గ సభ్యులు ఎస్‌కె లాల్మియా, సివిల్ సప్లై కార్మికులు నాగమల్లేశ్వరరావు, పద్మనాభం, పల్లపు గోపి, నాగరాజు, ప్రసాదు, లక్ష్మయ్య, బాలయ్య, రాము, ఏడుకొండలు, కృష్ణ పాల్గొన్నారు.




## ఎర్రుపాలెం ఎస్సైగా ఎం సురేష్

*ఎర్రుపాలెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



ఎర్రుపాలెం ఎస్సైగా గురువారం బాధ్యతలు స్వీకరించిన ఎం సురేష్ గతంలో ఖమ్మం టూ టౌన్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. ఎర్రుపాలెం ఎస్సైగా పనిచేసిన మెడ ప్రసాద్, ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

*మధిర, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*



పట్టణంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పొట్టి శ్రీరాములు గురువారం 70వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనర్సింహారావు, కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, మధిర పట్టణ అధ్యక్షులు వనమా కిరణ్‌కుమార్, జిల్లా మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ దారుగుండ్ల వెంకటలక్ష్మీ నర్సింహారావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ఆర్టీసీ



*ఎర్రుపాలెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*

ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం మాట్లాడుతూ.... 7వ తరగతి వరకు విద్యార్ధినీ విద్యార్థులకు అదే విధంగా బాలకలు 10వ తరగతి వరకు ఉచిత బస్సు పాసులు టీఎస్‌ఆర్టీసీ అందిస్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించడం మంచిది కాదని ఆర్టీసీలో ప్రయాణీంచడం సురక్షితం, శుభప్రదం, సుఖమయం అని ఆర్టీసీ బస్సులోనే ప్రయణం చేయలని, ఆర్టీసీని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిపోయ ట్రాఫిక్ ఇన్‌చార్జ్ టీసీఎన్ రెడ్డి, ఆర్టీసి సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధనుర్మాస వ్రత మహోత్సవాలకు ముస్తాబైన శ్రీకోదండ రామాలయం

## 16 నుంచి జనవరి14 వరకు ధనుర్మాసోత్సవాలు

*వైరా, ప్రభాతవార్త:*

వైరా మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఈ నెల16వ తేది నుండి జనవరి 14వ తేది వరకు వైభవంగా నిర్వహించేందుకు వికాస తరంగిణి వాసవి మహిళా మండలి భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించుచున్నారు. సకలజనులకు వేర్వేరు దేవతలు ఉన్న లక్ష్మీ అక్కర్లేని వారు ఉండరు. అందరికి లక్ష్మీ సంపద కావాల్సిందే కదా సృష్టికర్త బ్రహ్మ మొదలుకొని మానవులు దాకా అందరికి సిరి సంపదలు మంగళ సౌభాగ్యాలు అవసరమే. వీటన్నింటిని ప్రసాందించేది లక్ష్మీ అమ్మవారు. లక్ష్మీదేవికి ప్రతీ కలిగించు యజ్ఞములు పూజలు నిర్వహిసూనత శ్రీకోదండ రామాలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి అమ్మవారికి కోర్కెలు విన్నవించుకుంటే అనుగ్రహములు సిద్ధిస్తాయని, అష్టలక్ష్మీ కటాక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం అని శ్రీమాన్ ఆరుట్ల సతీష్‌కుమార్ చార్యులు, తెలిపారు.

**ధనుర్మాస విశిష్టత**

సూర్యుడు ధన రాశిలో ప్రవేశించడంతో ధన



సంక్రమణ ముహూర్తంలోని పవిత్ర ధనుర్మాస వ్రతం ఆరంభమవుతుంది. మాసానం మార్గశిరోహం మాసాలతో మార్గశిర మాసానినన నేను అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో ప్రకటించారు. మార్గం అంటే దారి భగవానుడిని అచంచల విశ్వాసాన్ని పెంపొందింపజేసి ఇహపరాల్లో కైంకర్యం భాగ్యం ఇచ్చేది మార్గశివ వ్రతం. ఈ మాసం పరమ పవిత్రమైంది. ఈ కాలంలో మనం చేసే దైవ సాధన ఉత్తమ ఉత్తమ



ఫలితాన్ని ఇస్తుంది. గోదాదేవి శ్రీకృష్ణ భగవానుని పొందడం కోసం ఈ మాసంలో తిరుప్పావై ధనుర్మాస వ్రతం ఆచరించింది.

**నిత్య నిధి కార్యక్రమాలతో పాటు విశేష కార్యక్రమం**

శ్రీకోదండ రామాలయంలో ధనుర్మాస వ్రత ఉత్సవాల్లో భాగంగా ఈ నెల16న శుక్రవారం రాత్రి 6.18 గంటలకు ధనుర్మాస ఆరంభం మొదటి పాశుర విన్నపం తీర్థప్రసాద వినియోగం నెల రోజులు 41 పర్యాయాలు హనుమాన్ చాలీషా మార్గశిర బహుళ ఏకాదశి సందర్భంగా ఆలయంలో విశేష పుణ్యదాయక లక్ష తులసి పూజలు ఫలితంగా సర్వజన ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యములు నిత్య సౌభాగ్యాములు లభిస్తున్నందున 23వ తారీఖు శుక్రవారం ఉదయం 10.30గంలకు గోదా లక్ష్మీ అమ్మవారికి మహిళా భక్తులచే సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమ పూజలు 25న ఆదివారం ఉదయం 11గంటలకు స్వామి వారికి అమ్మవారికి శ్రీపుష్పయాగం 2023 జనవరి 1న ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా, 2వ తారీఖు సోమవారం ముక్కోటి ఏకాదశి ఉదయం 5గంటలకు ఉత్తర భారత దర్శనం, 10గంటలకు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం 108 పర్యాయాలు, హరేరామ నామ కీర్తనలు, 8న ఆదివారం రాత్రి 6గంటలకు గోదాలక్ష్మి అమ్మవారికి దీపోత్సవం, 10న మంగళవారం నుండి 12 గురువారం వరకు అధ్యయనోత్సవములు, గోదాదేవి అమ్మవారికి రైవోత్సవం 108 గంగాళములతో దివ్యపాయాస నైవేద్యం 14 శనివారం ఉదయం 10గంటలకు గోదా రంగనాథ్ కళ్యాణం జరుగుతాయని, 15న ఆదివారం మకర సంక్రాంతి ప్రత్యేక పూజలతో ధనుర్మాస వ్రత మహోత్సవం ముగుస్తాయని అర్చకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6.15 గంటల నుండి 7గంటల వరకు భక్తులు గోత్రనామాలతో అర్చన, సాయంత్రం 6గంటల నుండి 7 గంటల వరకు ఆరాధన భజన కార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాద వినియోగం కలదని, ప్రతి శుక్రవారం ఆలయంలో రాత్రి 6గంటల నుండి 6.30గంటల వరకు గోదాలక్ష్మికి కుంకుమ పూజలు నిర్వహించుచున్నామని తెలిపారు. త్రికాలాల్లో దైనందిని కార్యక్రమాలతో ఆలయంలో ధూపదీప నైవేత్యాలతో విజయాలను చేకూర్చాలని సిరిసంపదలు కలగజేయాలని, కన్యలకు కళ్యాణమస్తు అని దీవెన అందించాలని, దేవాలయం చుట్టూ 11 సార్లు ప్రదక్షిణ చేసి స్వామి వారికి లక్ష్మీదేవికి గోదాదేవికి వస్త్రాలు



సమర్పించి ఒడి నింపి వివిధ పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో కొలవడం జరుగుతుందని తెలిపారు. ధనుర్మాస వద్ద నెల రోజులు భక్తులు రూ.316లు చెల్లించి గోత్రనామాలతో పూజలు జరుపబడతాయని, అమ్మవారికి చేసిన సమర్పించే భక్తులు ఒకరోజు ముందుగా ఇవ్వాలని అర్చకులు తెలిపారు. ప్రతినిత్యం 4గంటల ప్రాంతకాల ఆరాధన ప్రతిరోజు ఉదయం 9.30 గంటలకు ప్రత్యేకంగా దంపతులచే ఆలయంలోని గోదారంగనాధుల మూర్తులకు విశేష ఆరాధన నిర్వహిస్తామని తెలిపారు. కోదండ రామాలయంలో ధనుర్మాస నెల రోజులు స్థానిక వికాస తరంగిణి వాసవి మహిళా మండలి భక్త బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ఉంటాయని మేనేజర్ ఎస్‌విడి.ప్రసాద్ తెలిపారు.



## మత్స్య సహకార విధి విధానాలు అమలు జరగాలి

*మధిర, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*

మత్స సహకార సంఘానికి సంబందించి విధివిదానాలను అమలు చేస్తూ సంఘం ముందుకు సాగాలని మత్సశాఖ జిల్లా అదికారి ఆంజనేయ స్వామి కోరారు. గురువారం మధిర సొసైటీ సాధారణ సర్వసభ్య సమావేశం పట్టణంలోని మృత్యుంజయ స్వామి ఆలయం ప్రాంతంలో నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు పులిపాటి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధానంగా చెరువులలో చేప పిల్లల పెంపకం చెరువుల పర్యవేక్షణ చేపల వేట అమ్మకం సొసైటీకి అమ్మకపు నిధుల జమ వంటి అంశాలతో పాటు విధిగా నిర్వహించాల్సిన రికార్డుల విషయమై ఏడి సొసైటీ సభ్యులకు వివరించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న రీతిలో చేపల వేట అమ్మకం తర్వాత వచ్చే లాభాలను పంచుకునే విషయమై స్పష్టమైన విధానాలను అనుసరించాలని ఇది బైలాకు అనుగుణంగా సాగాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు జరిగిన వ్యవహారాలకు సంబంధించి పెట్టిన ఖర్చుల గురించి రికార్డుల పరంగా పారదర్శకంగా ఉండాలని సభ్యులందరి ఆమోదంతోనే భవిష్యత్ కార్యక్రమం కొనసాగించాలని ఏడి సూచించారు. సభ్యులందరి నిర్ణయాల మేరకు సంఘం ముందుకు సాగుతుందని అధ్యక్షుడు సుబ్బారావు సభకు తెలిపారు.




# పీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లికి ఘన సన్మానం

*కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

పీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గజమాలతో ఆయనను సన్మానించారు. ఆనంద కోలాహలంతో ఆనందం వ్యక్తం చేశారు. అమరవీరుల స్థూపం నుంచి పోస్టాఫీస్ వరకు భారీ ఊరేగింపుతో ఎడవల్లికి స్వాగతం పలికారు. ఎడవల్లి నాయకత్వం వర్ధిల్లాలి ... జై ఎడవల్లి... జైజై ఎడవల్లి అంటూ నినాదాలు చేశారు. నీతి నిజాయితీ, నిబద్ధతతో పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఎడవల్లికిమంచి





గుర్తింపు వచ్చిందని పలువురు వక్తలు కొనియాడారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేరస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ నియోజకవర్గంలో అందరిచేత శభాష్ అనిపించుకుంటున్న మా నాయకుడు ఎడవల్లి కృష్ణ మరెన్నో పదవులు అదిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ... తనపై అభిమానంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను కాంగ్రెస్ నాయకుడిగా ఏనాడూ చెలామణి కాలేదని, కేవలం ఒక కార్యకర్తగా మీలో ఒకడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని, తనపై నమ్మకంతో ఏఐసీసీ, పీసీసీ నాయకులు ఇచ్చిన పదవి కోసం అనుక్షణం కష్టపడి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు,ఆ ంతోటి పాల్, వెంకటేశ్వర్లు, నూకల రంగారావు, సిరంగి శ్రీనివాస్, కళ్లేపల్లి రాజు, కొప్పుల రమేష్, వాలి, జరినా, రాజ్యలక్ష్మీ, చంద్రకళ, చాంద్‌ఫాషా, పూనెం అనుదీప్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

*చంద్రుగొండ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



పొట్టిశ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దామని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు అన్నారు. గురువారం పొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకల సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు రామారావు, హరి, నరేష్, సంకా కృపాకర్, వనమా శ్రీను, గణేష్, చిట్లూరి నాగేశ్వరరావు, సాయిబాబా, భూపతి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

*చంద్రుగొండ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



జిల్లా గణితఫోరం ఆధ్వర్యంలో చంద్రుగొండ జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును నిర్వహించారు. మండలం నుంచి పోకలగూడెం చంద్రుగొండ మద్దుకూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి మొత్తం 25 మంది విద్యార్థులు ఇంగ్లీస్ మీడియం తెలుగు మీడియం నుంచి పాల్గొని ప్రతిభ కనపర్చారు. మండలస్థాయిలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒక విద్యార్థిని, ఇంగ్లీష్ మీడియంలో చంద్రుగొండ హైస్కూల్ నుంచి తమన్న, ఎండీనబీలా తహారి, రేణుశ్రీలు మొదటి స్థానం పొందారు. మ్యాథ్స్ టీచర్లు నరసింహారావు, శకుంతల, నరేష్, బి.రమేష్, పద్మలు నిర్వహించారు. హెచ్ఎం ఆనంద్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు మంజుశ్రీలు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతికి మాలమహానాడు సంతాపం

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

ప్రముఖ న్యాయవాది గడిపల్లి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు బూర్గుల ప్రకాశం మృతదేహాలను మాలమహానాడు నాయకులు సంతాపం తెలిపారు. రామవరంలోని నెహ్రూబస్తీకి చెందిన బూర్గుల ప్రకాశం, పంజాబ్‌గడ్డలోని సుజాతనగర్ ఎంపీడీవో వెంకటలక్ష్మీ భర్త, న్యాయవాది గడిపల్లి సూర్యనారాయణల మృతదేహాలకు పూలమాలలు వేశారు. వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, ధన్బాద్ సర్పంచ్ బానోత్ రాందాస్, శ్రీకాంత్, మూర్తి, మోహన్, శివాలు, సోమరాజు, కృష్ణ, హరినాథ్, రాజు, నారాయణ, విజయ్, కార్తీక్, మాలవమానాడు నాయకులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీవో

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



మండలంలోని పడమటి నర్సాపురం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఫుడ్ పాయిజన్ విషయంపై ఐటీడీఏ పీవో గౌతమ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో చాలా సేపు మాట్లాడారు. వారి సామర్థ్యాలను పరిశీలించారు. వారికి పాఠాలు బోదించారు. సాధన బుక్స్ చూశారు. లైబ్రరీని పరిశీలించారు. పిల్లలతో చాలా సేపు ముచ్చటించారు. సంఘటన జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. జూలూరుపాడులోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. గ్రంథాలయం ఆవరణలో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తొండపు సుబ్బారావు, భాను ప్రకాష్, వేముల గురునాథం, ఉడత పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు భరోసా సీఎంఆర్ఎఫ్

*రాయపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

పేద ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ భరోసాను ఇస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలంలోని రాగన్నగూడెం గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు రాములమ్మ 60వేలు, సీహెచ్ విజయ 25000 హెచ్ మౌనిక 60వేలు(ఏకతండా) ఎం అరుణ్‌కుమార్ ఒకలక్ష రెండు లక్షల 45వేల రూపాయల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు భూక్య దీప్లానాయక్, మునావత్ అమ్మి మాంజ్యానాయక్ పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

*రాయపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ నరేష్‌కుమార్ నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మన ఊరు మన బడి పథకం నుండి మంజూరైన అభివృద్ధి పనులపై అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడివో జీ.కిషన్, ఎంఈవో నోముల రంగయ్య, ఎంపీవో రామ్మోహన్, డీఈలు, ఏఈలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు స్కూల్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు ప్రభుత్వ చీఫ్ విప్ జిల్లా కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి క్రిస్మస్ వేడుకల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు అన్ని పండులను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. క్రిస్మస్‌ను పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలని ఆలోచనతో పేదలకు ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్‌లు దుస్తులు పంపిణి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

# సీపీఐలో భారీగా చేరికలు

**పాల్వంచ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**
ప్రజా ఉద్యమాల సారధి భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆకర్షితులై పాల్వంచ పట్టణంలోని వెంగళరావు కాలనీలో 50 కుటుంబాలు చేరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. నిరంతరం కష్టజీవుల సమస్యలపై పోరాడేది ఎర్రజెండాయేనని అన్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. దేశంలోని ప్రజలు సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని కేంద్ర ప్రభుత్వం నేడు ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం ప్రైవేట్ పరం చేస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, కే.రమేష్, శ్రీనివాస్, సందీప్, అంజి, మక్కన్‌సింగ్, రవి, రిటైర్డ్ రేంజర్ కాంపాటి వీరసేత్యమిలు పాల్గొన్నారు.






## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

**పాల్వంచ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**



తెలుగువారి ముద్దుబిడ్డ అమరజీవి పొట్టిశ్రీరాములు 70వ సంవత్సరం వర్ధంతి సందర్భంగా హైస్కూల్‌రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. పాల్వంచ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చలువాది ప్రకాష్ మాట్లాడుతూ... తెలుగు మాట్లాడుతున్న ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణం పోయేంత వరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగుభాషా ప్రాతిపదికన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్, పెండ్యాల రోజాలక్ష్మీ, వంకధార కుమార్, ఉప్పల వెంకటేశ్వర్లు, కూల్‌డ్రింక్‌షాప్ వెంకన్న, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, బచ్చు మూర్తి, చావా సంతోష్, పెండ్యాల విజేందర్, రమేష్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన నిహారిక

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**




కాకతీయ యూనివర్సిటీ బుధవారం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్‌లో మండలంలోని వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని వై.నిహారిక క్లాసికల్ డాన్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 16,17 తేదీల్లో జరిగే యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని నిహారికను కళాశాల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి, సీఈవో చైతన్యకృష్ణ, ప్రిన్సిపాల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో అధికారి మల్లేష్, ప్రవీణ్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో వ్యక్తికి రెండు సంవత్సరాలు జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**
హత్యాయత్నం కేసులో సుజాతనగర్ గ్రామానికి చెందిన వ్యక్తికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... సుజాతనగర్ గ్రామానికి చెందిన దూకుంట్ల రామలక్ష్మణరావు పాన్‌షాప్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. 2013 ఏప్రిల్ 17న గద్దం శ్రీనివాసరావు అనే వ్యక్తి తనకు అప్పుగా కూల్‌డ్రింక్, సిగరెట్ ఇవ్వమని అడుగగా ఇంతకు ముందు తీసుకున్న వాటికి డబ్బులు ఇవ్వు, అప్పు తీర్చకపోగా కొత్త అప్పు అడుగుతున్నావునీకు అప్పు ఇవ్వను అని చెప్పడంతో నీ షాప్‌లోని సీసాలు అన్ని పగలగొడతానని తనకు బెదిరించి బూతులు తిట్టుతూ పక్కనే ఉన్న కొబ్బరి బోండాలు అమ్ముతున్న షాప్ వద్దకు వెళ్లి కొబ్బరి బోండాలు కత్తి తీసుకొని తనపై దాడి చేయగా ఎడమచేతి వంక కింద గాయం అయింది. తన భార్య శారద అడ్డురాగా రెండు వేళ్లకు గాయాలు అయ్యాయి అని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఏఎస్సై కోటయ్య కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం అప్పటి సీఐ నరేష్‌కుమార్ దర్యాప్తు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో పది మంది సాక్షుల విచారణ అనంతరం గద్దం శ్రీనివాసరావుకు ఐపీసీ 249 బీ ప్రకారం నెల రోజులు జైలుశిక్ష, రూ.500 జరిమానా, ఐపీసీ 307 ప్రకారం రెండు సంవత్సరాలు జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## ఎంపీడీవో భర్త మృతికి నాయకుల సంతాపం

**సుజాతనగర్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**



సుజాతనగర్ ఎంపీడీవో వెంకటలక్ష్మీ భర్త గడిపల్లి సూర్యనారాయణ (అడ్వకేట్) గురువారం మృతి చెందారు. ఈ వార్త తెలుసుకన్న మండల టీఆర్ఎస్ నాయకులు రామవరంలోని ఆమె నివాసానికి వెళ్లి సూర్యనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సొసైటీ అధ్యక్షుడు మండె వీరహన్మంతరావు, భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, టీఆర్ఎస్ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ, బాలాజీ నాయక్, సురేందర్, కుమారస్వామిలు ఉన్నారు.

## న్యాయవాది మృతికి సంతాపం

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**



సుజాతనగర్ మండలం ఎంపీడీవో వెంకటలక్ష్మీ భర్త, న్యాయవాది సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడు, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో రామారావు, ప్రధాన కార్యదర్శి కే.వీరబాబులు నివాళులర్పించారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి సంతాపం, సానుభూతి తెలిపారు.

## రైతులకు సస్యరక్షణపై అవగాహన సదస్సు

**చండ్రుగొండ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**
రైతులకు సమగ్ర సస్యరక్షణపై అవగాహన సదస్సును నిర్వహించారు. అశ్వారావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు అఫ్జల్ బేగం ఆధ్వర్యంలో చండ్రుగొండ రైతు వేదికలో రైతు సోదరులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు, పురుగు మందుల డీలర్లు సేంద్రీయ వ్యవసాయం పద్ధతులపై, సమగ్ర సస్యరక్షణ ఏ విధంగా చేపట్టాలి, వాతావరణ కాలుష్య నియంత్రణ నివారణ చర్యలు గురించి భూమి ఆరోగ్యం గురించి ఆయిల్‌ఫామ్ సాగు అధిక విస్తీర్ణంపై అవగాహన కల్పించారు. ఎంఏవో వినయ్, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, సాయి, భాను, శ్రీనివాస్, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.



## నిజాయితీ కలిగిన నాయకుడిని కోల్పోయాం

**- ఎల్లంకి నారాయణ సంతాపసభలో కూనంనేని**

**జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**



పార్టీ అభివృద్ధి కోసం శ్రమించిన నిజాయితీ గల నాయకుడిని కోల్పోవడం బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జూలూరుపాడులో ఎల్లంకి నారాయణ సంతాపసభను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాడని, నిజాయతీని నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని, ఆయన మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. భాగం హేమంతరావు, సాబీర్‌పాషా, చంద్ర నరేంద్రకుమార్, కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**సుజాతనగర్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**
ఈ నెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు గండమళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో ఈ మహాసభలు జరుగుతాయని, విజయవంతం చేయాలని కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి

**-సాధారణ ప్రసవం చేస్తామని గైనకాలజిస్ట్ డాక్టర్ల పోటాపోటీ నిర్వాకం**

**-హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యుల,నాయకుల ఆందోళన**



*మణుగూరు రూరల్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

వైద్యో నారాయణో హరి అంటారు.. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోయేలా చేస్తున్నారు. బుధవారం మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా గర్భిణికి వైద్యం అందక శిశువు తల్లి గర్భంలోనే మృతి చెందింది. బిడ్డతల్లి మషాబి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ప్రాణాలతో బయట పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ మషాబి,గౌసుద్దీన్ దంపతులు ఈ నెల 8వ తేది నుండి మణుగూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. 12వ తేదినాడు కాన్పు కోసం వంద పడకల ఆసుపత్రిలో మషాబి చేరింది. మణుగూరు ఏరియా ఆసుపత్రి వైద్యురాలు తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని సాధారణ ప్రసవం (నార్మల్ డెలవరి)అవుతుందని కొంత సమయం పడుతుందని కుటుంబ సభ్యులకు తెలిపారు. 13వ తేది ఏరియా ఆస్పత్రికి చెందిన మరో వైద్యుడు(గైనకాలజిస్ట్) సాధారణ ప్రసవం కాదని ఆపరేషన్ చేయాల్సిందేనని ఆప రేషన్ థియేటర్కు నిండు గర్భిణీని తీసుకోని వెళ్లారు. ఇంతలో అక్కడికి చేరుకున్న వైద్యురాలు.. నేను సాధారణ ప్రసవం చేస్తానని చెప్పానుగా అంటూ మంగళవారం రాత్రి సుమారు 11 గంటల వరకు తన పర్యవేక్షణలో గర్భిణీని ఉంచుకొని చివరకు పరిస్థితి విషమించడంతో హుటాహుటినా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకోని వెళ్లాలంటూ 108 సహాయంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైధ్యులు కుటుంబ సభ్యులతో సంతకాలు తీసుకొని ఆపరేషన్ చేసి తల్లిగర్భంలో మృతి చెందిన శిశువును బయటకు తీశారు. తల్లికి ప్రాణాపాయం తప్పిందన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి వరకు గర్భిణీతో వచ్చిన మణుగూరు వైద్యురాలు అక్కడ జరిగిన సంఘటనతో మాయం కావడం గమనార్హం. నిర్లక్ష్యంగా వైద్యం చేసి తల్లిగర్భంలోనే శిశువు మృతికి కారణమైన వైద్యురాలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు,సాంబాయిగూడెం గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మణుగూరు ఏరియా ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ.ముత్యం రమేష్,ఎస్సై రాజ్‌కుమార్‌లు ఆందోళన చేపడుతున్న వారితో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. ఈ దుర్ఘటనతో ఆసుపత్రి వర్గాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## సిటీస్టైల్ జిమ్ క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే వీరయ్య

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఈ నెల 11,12 తేదీలలో హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వద్ద జరిగిన రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో భద్రాచలంకు చెందిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారులు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య శుభం ఫంక్షన్‌హాల్‌లో క్రీడాకారులను, కోచ్ జీ.వీ.రామిరెడ్డిను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. క్రీడల ద్వారా శరీర ఫిట్నెస్ మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ స్పోర్ట్స్‌లో బంగారు పథకాలు సాధించిన విజేతలకు రైల్వే, టెలికాం, పోస్టల్ తదితర సెంట్రల్ గవర్నమెంట్ సెక్టార్‌లలో ఉద్యోగాలు కూడా వస్తాయని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు కూడాఎంపికై భద్రాచలానికి క్రీడాపరంగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు మల్లేష్, కోశాధికారి బోగాల వీరారెడ్డి, పట్టణంలో పలు క్రీడాసంఘాలు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు అభినందించారు.



## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించిన డీజీపీ

**- ఛత్తీస్‌గఢ్ బార్డర్ ఆలుబాక బేస్ క్యాంపు సందర్శన**

**- విలేఖరుల సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి**

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



జిల్లాలోని కొత్తగూడెం హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌నరు డీజీపీ మహేందర్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ... మావోయిస్టు ఆపరేషన్‌లో భాగంగా ములుగు, భద్రాద్రి జిల్లాలను సందర్శించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్ బార్డర్‌లో ఉన్న ఆలుబాక బేస్‌క్యాంపును కూడా సందర్శించామని, తెలంగాణ రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా కొనసాగించే లక్ష్యంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ములుగు, భద్రాద్రి జిల్లా పోలీసుల పెర్ఫార్మెన్స్, జిల్లా పోలీసు వ్యవస్థ చేసిన కృషి, సాధించిన ఫలితాలు, భవిష్యత్తు ప్రణాళికలను రివ్యూ చేసినట్లు చెప్పారు. ములుగు జిల్లాల పోలీస్ వ్యవస్థలు అలాగే ఇక్కడ ఉన్న స్పెషల్ పార్టీ, జిల్లా పోలీస్ స్టేషన్లపై అధికారులు సమిష్టిగా పనిచేస్తూ ప్రజల భాగస్వామ్యంతో ఎప్పటికప్పుడు చర్యలు రెండు జిల్లాల్లో మావోయిస్టులు అడుగుపెట్టకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశం, మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఉండాలనే లక్ష్య సాధనలో రెండు జిల్లాలు పోలీస్ వ్యవస్థలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాము.



# చరవాణితో విద్యుత్ బిల్లు

**బిల్లింగ్ సమస్యలకు చెల్లు**

**బిల్లర్ల సెల్‌ఫోన్‌లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్**

**ఆన్‌లైన్‌లోనే వినియోగ దారుడి చెల్లింపులు**



*కరకగూడెం,ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు అన్‌లైన్ సేవలను విస్తృతం చేస్తున్నారు.రీడింగ్ నమోదు,ఆన్‌లైన్‌లో బిల్లుల అప్‌లోడింగ్‌కు జాప్యం జరుగుతుండటంతో వినియోగ దారులకు ఆన్‌లైన్‌లో బిల్లులు కనిపించేందుకు రెండు,మూడు రోజులసమయం పట్టేది.దీన్ని అదిగమించి రీడింగ్ తీసిన వెంటనే వినియోగదారుడికి ఆన్‌లైన్‌లో కనిపించే విధంగా చర్యలు చేపట్టారు.జనవరి నుంచి దీన్ని అమలులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.ఇప్పటి వరకు విద్యుత్ సిబ్బంది మీటర్ నుంచి అనలాజికల్ పరికరం ద్వారా రీడింగ్ సేకరించి నమోదు చేయగానే బిల్లు వస్తుంది.ఇందులో ఇదివరకటి రీడింగ్ సహ ప్రస్తుత యూనిట్లు తదితర వివరాలు ఉంటాయి.ఈ బిల్లును తరువాత సర్వర్‌ద్వారా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసేవారు.తరువాత వినియోగ దారులు ఆన్‌లైన్ బిల్లులు చెలించేవారు.సాదారణంగా ఒక్కో బిల్లు అన్‌లోడ్ చేయడానికి 30 సెకెండ్ల వ్యవది పట్టేదని,ఒ ఇంజనీర్ తెలిపారు.సాంకేతిక కారణాలు సర్వర్ సరిగా స్పందించక పోవడం,సంకేతాలు అందక పోవడం తదితర కారణాలతో ఒక్కోసారి అప్లోడ్‌కు 3,4 రోజుల వ్యవది పట్టేది కొన్ని బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాక పోయేది.దీంతో విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చూపించడం లేదని కొందరు వినియోగ దారుల నుంచి ఫిర్యాదు అందేది.ఈ సమస్యను అధిగ మించేందుకు విద్యుత్ శాఖ కసరత్తు చేసింది.ప్రతీ నెల మీటర్ రీడింగ్ చేసే ఉద్యోగుల చరవాణులకు ప్రత్యేక సాఫ్టవేర్ అందించనున్నారు.వీరు చరవాణితో మీటర్ రీడింగ్ నమోదు చేయగానే బిల్లు రావడంతో పాటు సర్వర్ ద్వారా వెంటనే వినియోగ దారుడి చరవాణికి బిల్లు అప్‌లోడ్ అవుతుంది.దీంతో విద్యుత్ సిబ్బందికి ఎంతో సమయం కలిసి వస్తుంది.వినియోదారుడు కూడా వెంటనే బిల్లులు చెల్లించుకునే వెసులుబాటు ఉంటుంది.దీంతో ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించే వారికి ఇబ్బందులు తప్పనున్నాయి.దీనికి అవసనరమైన యాప్‌లను సిబ్బంది చరవాణిలకు అందిస్తారు.జనవరి నుంచి కొత్త పద్దతిలో మీటర్ రీడింగ్‌ను విద్యుత్‌బిల్లులు నమోదు చేసే అవకాశం ఉంది.

**ఆన్‌లైన్ ద్వారా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఉండవు**

**ఏఈ నరేందర్‌రెడ్డి కరకగూడెం**



ఇదివరకు విద్యుత్ బిల్లు రీడింగ్ సరిగా రాక పోవడంతో ప్రతీ నెల 17,18 తేదీ ల ల్లో పుర్తయ్యేది. కొన్ని బిల్లులు రీడింగ్ తప్పు వచ్చిందని గతంలో వచ్చిన బిల్లు మళ్లి వచ్చిందని దృష్టికి వచ్చాయి.ఇకపైన అలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం ప్రతి నెల 10 వతేదీ లోపల బిల్లులు పూర్తిచేసి వియోగదారులుకు అందజేస్తాం ఆన్‌లైన్ ద్వారానే బిల్లులు చెల్లించవచ్చు.

## పార్టీకోసం కష్టపడే వారికి తప్పక న్యాయం చేస్తా: ఏఐసీసీ చీఫ్

*సుజాతనగర్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

పార్టీకోసం కష్టపడే వారికి తప్పక న్యాయం చేస్తామని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఢిల్లీలో తనను కలిసిన కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయ బృంధానికి ఆయన భరోసా ఇచ్చారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలను ముందుకు తీసుకెళ్లడమే పార్టీ సిద్దాంతాలు అని,



కాంగ్రెస్ పార్టీ భావజాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నేషనల్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి, శ్రీనివాస్ గోమాసే, రాములు నాయక్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్, కొమరయ్య, టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు పాల్గొన్నారు.

# తొలిమెట్టు విద్యా ప్రమాణాలు పెరిగేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

*ఖమ్మం, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*

తొలిమెట్టు ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ కొణిజర్ల మండలం గుబ్బకురినత గ్రామ పంచాయితీ లల్లోరిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తీగలబంజరలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో తొలిమెట్టు అమలు, విద్యార్థులు ప్రగతిని క్షేత్రస్థాయిలో తనిఖీలు 3వ, 5వ తరగతి విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడగడం, అభ్యాసన చేయించడం ద్వారా పరిశీలించారు. సరళ పదాలు చదవడం, కూడికలు చేయడంలో ప్రగతిని పరిశీలించారు. పదాలు ఏలా చదువుతుంది. కూడికలు ఏవిధంగా చేస్తుంది. విద్యార్థులతో చెప్పించారు. తొలిమెట్టు




నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించి ఈ నెల 20లోగా నవంబర్ మాసాంతానికి నిర్ధేశించిన లక్ష్యాలు 100శాతం సాధించాలని కలెక్టర్ అన్నారు. ఇంగ్లీష్, తెలుగు చదవడంలో ఇంకనూ వెనుకబడి ఉండడంపై మండల విద్యాధికారిని ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షణ చేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం మేరకు ప్రగతి సాధించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా మండల విద్యాధికారి శ్యామ్‌సన్, ఏఎంవో రవికుమార్, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, మండల తహాశీల్దార్ సైదులు, టీఎస్ఇడబ్ల్యు, ఐడీసీ డీఈ వైకుంఠాచారి, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా సింగరేణి డే వేడుకలు నిర్వహించాలి

## -మణుగూరు ఏరియా జీఎం

## జి. వెంకటేశ్వరరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని, ఏరియా అధికారులు అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి డే వేడుకలపై నిర్వహణ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 23న నిర్వహించనున్న సింగరేణి డే వేడుకల సందర్భంగా ఈ నెల 19



నుంచి 21 వరకు పలు రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు డి. లలిత్‌కుమార్, జి. నాగేశ్వరరావు, డి. వెంకటేశ్వర్లు, ఫిజిరాల్డ్, కె. వెంకట్రావు, సలగల రమేష్, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డాక్టర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:*

తీన్మార్ మల్లన్న 7200 యాత్రలో భాగంగా మణుగూరుకు విచ్చేసిన సందర్భంగా గురువారం మణుగూరు సాయిరాం ఫంక్షన్ హాల్ నందు పినపాక నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కో-ఆర్డీనేటర్ వలసాల వెంకటరామారావు ఆధ్వర్యంలో పినపాక, భూర్గంపాడు మండలాల మున్నూరు కాపు



సంఘం అధ్యక్షులు బొడ్డు ఏసుబాబు, వరాల వేణు, యూత్ నాయకులు బొడ్డు సునీల్‌కుమార్‌లు కలిసి పలు అంశాలపైన చర్చించారు. అనంతరం తీన్మార్ మల్లన్నకు పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడికి డాక్టరేట్

*ఖమ్మం ప్రభాతవార్త: డిసెంబర్ 15,*



స్థానిక ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న యాచవరపు రవివర్ధన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. ఈ మేరకు పరీక్షల విభాగం అధికారికంగా ప్రకటనలో తెలిపింది. ఓయు పొలిటికల్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యం. కృష్ణకుమార్ పర్యవేక్షణలో "పొలిటిక్స్ ఆఫ్ అలయన్సెస్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అండ్ ఇన్ ఇంప్లికేషన్స్ ఆన్ ఎలక్టోరల్ పొలిటిక్స్" అనే అంశంపై పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి. వెంకటేశ్వరరెడ్డి, కెఎస్ఎస్ రత్న ప్రసాద్, పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ధనమూర్తి, వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ రవివర్ధన్‌కు అభినందనలు తెలిపారు.

# మాజీ పర్సనల్ మేనేజర్ మృతికి సంతాపం

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన పర్సనల్ మేనేజర్ బుచ్చయ్య మృతికి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు సంతాపం తెలిపారు. భద్రాచలం సమీపంలోని పెద్దమట్టపల్లి గ్రామానికి తరలించే క్రమంలో అంబులెన్స్‌లో ఆయన మృతదేహానికి పూలమాల వేశారు. నివాళులర్పించిన వారిలో సుధాకర్, శేఖర్‌బాబు, మూర్తి, శ్రీనివాస్, సుందర్, సాగర్, శ్రావణ్‌కుమార్, అజయ్, శేఖర్‌బాబులు నివాళులర్పించారు.






# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం పోటి శ్రీరాములుకి ఘన నివాళి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహానీయులు తెలుగు భాషకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందించిన పోట్టి శ్రీరాములు సత్యము, అహింస జివిత గమనంగా ఎంచుకున్న మహోన్నత త్యాగశీలి గురువారం వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం తరుపున పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లగడపాటి మాట్లాడుతూ..... పోట్టి శ్రీరాములు సేవల్ని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథిగా ఖమ్మం పట్టణ నగర ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి హాజరైయ్యారు. సిద్దంశెట్టి శ్రీకాంత్, లగడపాటి వెంకటేశ్వర్లు, పళ్ళపోతు ప్రసాద్, కోదుమూరు భద్రయ్య, వెల్లంపల్లి వెంకటసుబ్బారావు, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, గుమ్మడపల్లి శ్రీనివాస్, కోదుమూరు జగన్నాథం, పుల్లారావు, వేముల సుధీర్‌బాబు, పబ్బతి ప్రదీప్, సోనీ, మురళీధర్, ఘన్ శ్యామ్ పాల్గొన్నారు.

# యూనివర్సిటీ స్థాయిలో ప్రియదర్శినికి ప్రథమ బహుమతి

## ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్

## అదరగొట్టిన ప్రియదర్శిని విద్యార్థులు

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*




కాకతీయ యూనివర్శిటీ స్థాయిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌లో ప్రియదర్శిని విద్యార్థులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. గ్రూప్ డ్యాన్సలో ప్రథమ బహుమతులు పొందారు. యూనివర్సిటీ స్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డ॥ కాటేపల్లి నవీన్‌బబు, ప్రిన్సిపల్ రామారావులు అభినందించారు.






## రహదారి మరమ్మతులకు నిధులు మంజూరుచేసిన రేగా

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోడు ఇసుక,బొగ్గుతో వెళ్ళే బారీ వాహనాలు జత కావడంతో మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై మొండి కుంటలో రోడ్డు గుంతలమయమయింది.గ్రామంలో వాహన దారులు, ప్రజలు పడుతున్న అవస్థలను సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన రేగా తక్షణం రోడ్డు మరమ్మతులకు 27లక్షల రూపాయలు మంజూరు చేశారని,రేపటినుండే(శుక్రవారం)పనులు ప్రారంభమవు తాయని సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా రేగాకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## లంక దశ దిన కర్మలకు హాజరైన సూర్య

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.



నెల్లిపాకబంజర పంచాయతీలోని టేకులగుట్టలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లంక సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా గురువారం దశ దిన కర్మలు నిర్వహించారు.ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క తనయుడు సూర్య కార్యక్రమానికి హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చా నర్సింహారావు,నాయకులు బొల్లినేని సురేష్,గజ్జి మనోజ్,మల్లెం కరణ్‌కుమార్,పర్శిక ఆది పాల్గొన్నారు.

## బీటీపీఎస్ బూడిదను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలి

**-బీజేపీ ఆధ్వర్యంలో సీఈకి వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) నుంచి వచ్చే బూడిదతో గోదావరి ప్రాంతంలో ఒక పాయ సుమారు 15 అడుగుల వరకు బూడిద చేరి రైతులకు నీరు అందే పరిస్థితి లేనందున సుమారు 200 ఎకరాలు యాసంగి వరి పంట వేసే అవకాశం లేదని వెంటనే బూడిద తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు గురువారం బీటీపీఎస్ సీఈ బి. బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు రాములు, జనార్ధన్, రమేష్, రామచంద్రయ్య, సర్వయ్య, రామచంద్రు పాల్గొన్నారు.



# ముమ్మరంగా వానాకాలం వరి కోతలు

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.

మండలంలో వానాకాలం వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువు, గొల్లగూడెం సమీపంలోని శనగచెరువు, అశ్వాపురం సమీపంలోని తీగలచెరువు, మిట్టగూడెం సమీపంలోని ఎర్రబొక్కలచెరువు, జగ్గారం సమీపంలోని చింతలచెరువు, పాములపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మరియు చిన్నచిన్న చెరువులు, కుంటల కింద సుమారు 10వేల ఎకరాలలో వానాకాలం రైతులు వరిసాగు చేశారు. వరి కోతదశకు రావడంతో అన్నదాతలు వరికోత యంత్రాలపైనే ఆధారపడి బిజీబిజీ అయ్యారు.



**అన్నదాతలకు పాసు పుస్తకాలు లేని చింత**

తుమ్మలచెరువు ఆయకట్టు కింద యేండ్ల తరబడి తమ భూముల్లో వరిసాగు చేస్తున్నా నేటికీ పట్టాదారు పాసుపుస్తకాలు రాక కొంతమంది అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పాసు పుస్తకం కావాలనడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.దీనిపై మండల వ్యవసాయాధికారిని ఆశ్రయించగా భూమిశిస్తు రశీదు,పహాని ఏదో ఒక ప్రూఫ్ కావాలనడంతో ఏ ఆధారాలు లేని అన్నదాతలు కూడా ఉన్నారు.వరిసాగు చేసే రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని మండల అన్నదాతలు కోరుతున్నారు.

# పాలిటెక్నికల్ కళాశాల మంజూరు పట్ల హర్షం

పినపాక ప్రభాతవార్త:

పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నికల్ కళాశాల మంజూరు చేయడం పట్ల మండల బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, అధ్యక్షతన మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్‌లో గల ఆ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రేగా కాంతారావు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందు ఉంచడమే కాకుండా గిరిజనులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గంలో అత్యవసర వైద్య సదుపాయాల కోసం



మణుగూరు పట్టణంలోవంద పడకల ప్రభుత్వ వైద్యశాల మంజూరుకు కృషి చేయగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నికల్ కళాశాలను మంజూరు చేశారని అన్నారు. ఎంతోమంది విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి నవసరం లేకుండా అందుబాటులో పాలిటెక్నికల్ కళాశాలను తీసుకువచ్చారని అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో సిసిరోడ్లు మంజూరు చేయించడమే కాకుండా అవసరమైన చోట బ్రిడ్జిలు, రైతుల పొలాలకు వెళ్ళడానికి అవసరమైన మట్టి రోడ్లు మంజూరు చేశారని వారు అన్నారు. త్వరలోనే మంజూరు అయిన పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మోగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ కాయం శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలేటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, ఎగ్గాడి శ్రీరామ్, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కొండేరు రాము, కటకం గణేష్, గాండ్ల అశోక్ పాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీ అత్యంత వేగంగా అభివృద్ధి

**-మణుగూరుకు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు పట్ల హర్షం**

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగాకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:

పినపాక ఏజెన్సీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో అనేక రకాల అభివృద్ధి పనులు




జరుగుతున్నాయని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నూతన పాలిటెక్నిక్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రధాన భూమిక పోషించిన పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు పాలిటెక్నిక్ విద్య అభ్యసించేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారని దీనితో పాలిటెక్నిక్ విద్య అభ్యసించే విద్యార్థులకు దూర భారం తగ్గనున్నందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు ఆర్. వెంకటరెడ్డి, మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆర్. రామిరెడ్డి, బొల్లిశెట్టి నవీన్, మండల నాయకులు ఎడ్ల శ్రీనివాస్, రమణ, ఆవుల నర్సింహారావు, పాల్గొన్నారు.

# సింగరేణి డే వేడుకల్లో సేవా సభ్యులు ప్రత్యేకతను చాటాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నందు ఈ నెల 23న జరిగే సింగరేణి డే వేడుకల్లో ఏరియ సేవా సభ్యులు ప్రత్యేకతను చాటాలని, పండుగ వాతావరణం తలపించేలా ప్రతి ఇంటిని పచ్చని తోరణాలు, అందమైన రంగ వల్లులతో అలంకరించేలా చూడాలని ఏరియా సేవా అధ్యక్షురాలు జి. సునీత అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు సేవా సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్నింటా సేవా సభ్యులు కీలక భూమిక పోషించాలని, సేవా స్టాల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలోఏరియా అధికారులు సింగు శ్రీనివాస్, ఇల్లందు లేడీస్ క్లబ్ కార్యదర్శి డి. అనిత, షాకీరా బేగం, జాన్‌వెస్లీ, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సింగరేణి ఆవిర్భావ వేడుకల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఈనెల 23న నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు అనుకున్న సమయంలో పూర్తి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఘనకీర్తిని తెలియజేసే విధంగా సింగరేణి స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని, అలాగే అత్యుత్తమ ప్రతిభ



కనపరచిన అధికారులకు, కార్మికులకు సన్మానం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు, ఉత్తమ గృహాలంకరణ ఇండ్ల ఎంపికలు, తెలంగాణ రుచులతో కూడిన స్టాల్స్ సేవాసమితి ఉత్పత్తుల స్టాల్స్, సేవాసమితి సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, ఏరియా సర్వే అధికారి బాలాజీనాయుడు, జేకే ఓసీ ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడి బహిరంగ సభకు తరలిరండి




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఈ నెల 21న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారని ఈ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు, తెదేపా అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రాంచందర్‌రావు, రాష్ట్ర పార్టీ నిర్వాహక కార్యదర్శి తోటకూర శివయ్య, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ కోరారు. ఈ నెల 21న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించబోయే బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత హామీలు తప్ప ప్రజలకు ప్రయోజనం చేకూరింది ఏమీ లేదని మళ్లీ ప్రజలు తెదేపా పాలనను కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ప్రజలందరూ 21న జరిగే బహిరంగ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్‌రమేశ్‌బాబు, మాజీ కౌన్సిలర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పాలమూల బాలకృష్ణ, కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అజ్మీరా హరినాయక్, పుట్ట ఉపేందర్, క్లింట్‌రోచ్, కృష్ణారెడ్డి, చంద్రయ్య, కోటేశ్వర్‌రావు, శ్రీహరి పాల్గొన్నారు.

## జీసీసీ హమాలీ కార్మికుల వేతన ఒప్పందాన్ని అమలు చేయాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

జీసీసీ గోదాంలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల నూతన వేతన ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు యాకూబ్‌షావలి డిమాండ్ చేశారు. గురువారం వేతన ఒప్పంద జీవో అమలుకై కార్మికులు చేస్తున్న సమ్మెకు ఇఫ్టూ మద్దతు లుపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన ఆయన మాట్లాడుతూ 2022 జనవరితోనే వేతన ఒప్పందం ముగిసిందని, ఆగష్టు 16వ తేదీన సివిల్ సప్లై కమిషనర్ హైదరాబాద్‌తో ఒప్పందం రిగిందన్నారు. వేతన ఒప్పందం జరిగి నెలలు గడుస్తున్నా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వెంటనే వేతన ఒప్పంద జీవోనుఅమలు చేసి జనవరి నుంచి ఏరియార్స్‌ను చెల్లించాలన్నారు. ఈ సమస్యపై సివిల్ సప్లై అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, వేములగురునాథం, హమాలీ యూనియన్ నాయకులు కట్టయ్య, శివ, గాంధీ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రిని కలిసిన దిండిగాల



ఇల్లెందు, ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ గురువారం న్యూఢిల్లీలో మర్యాధపూర్వకంగా కలిశారు. భారత్ రాష్ట్ర సమితి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ దిండిగాలను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాజేందర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సంగతి విధితమే.

## నేడు డయల్‌యువర్ ఛైర్మన్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



పురపాలకం పరిధిలోని 24వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను నేరుగా చరవాణి ద్వారా మున్సిపల్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసేందుకు ప్రతి శుక్రవారం డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ు మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావలి తెలిపారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు నేరుగా మున్సిపల్ ఛైర్మన్‌కు ఫోన్‌ద్వారా తెలియజేసి సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫోన్ ద్వారా సమస్యలను తెలియజేయాలనుకునే వారు ఫోన్ నెం: 905359694కు ఫోన్‌చేసి విన్నవించాలని పేర్కొన్నారు.

## నియోజక వర్గం అన్నిరంగాలల్లో అభివృద్ది

టేకులపల్లి, ప్రభాతవార్త:

ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు బొమ్మెర వరప్రసాద్, బానోత్ రామానాయక్‌లు అన్నారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృషి పట్టుదలతో పారిశ్రామిక కారిడాలుగా ఏర్పాటు, ఎంఎస్ఎంఈ ద్వారా శిక్షణ పొందిన గ్రామీణ ,పట్టణంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలు నిర్మూలించడానికి ఎమ్మెల్యే సొంత ఖర్చులతో వంద మంది నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించి వారికి సర్టిఫికేట్‌తో పాటు డిపిఆర్ చేపియడంలో సలహాలిస్తూ 22కోట్ల 95లక్షల రూపాయలను ఎస్బీఐ సహాకారంతో ఎంఎస్ఎంఈ శిక్షణ పొందిన వారికి అందజేశారు. ఎమ్మెల్యే హరిప్రియకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కొన్ని వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటి వరకు అభివృద్ది సాధించిన వాటిలో వైద్య ,విధాన పరిషత్తులు, ఏకలవ్య స్కూలు, బస్ డిపో,ప్రజాభవనం, ఉచిత కోచింగ్, భోజన సదుపా యాలతో ఉచిత వైద్యశాల, గ్రామీణ ప్రాంతాల్లో సిసిరోడ్లు , గ్రామాలకు లింకు కలుపుతూ బిటి రోడ్లు, చెక్‌డ్యాములు, టేకులపల్లిలో సెంట్రల్ లైటింగ్‌లతో పాటు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఎంతో పట్టుదలతో కృషి చేసి సాధించిందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బానోత్ రామ, భూక్య పాపానాయక్, సర్పంచ్ మాలోత్ సురేందర్, వాలు నాయకులు బోడ రమేష్, గుగులోత్ కృష్ణ, ఆంతోటి రాకేష్, భూక్య రాజా, బానోత్ నరేష్ పాల్గొన్నారు.




## ఇందన పరిరక్షణ దినోత్సవం



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ 150 వారాల కార్యక్రమంలో భాగంగా గురువారం ఇందన పరిరక్షణ దినోత్సవాన్ని పుస్కరించుకొని 93వ వారం కార్యక్రమం ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం ఎం.షాలేమురాజు మాట్లాడుతూ నేడు దేశంలో 70 శాతం విద్యుత్తు ఉత్పత్తి థర్మల్ ఫవర్ స్టేషన్ ద్వారానే ఉత్పత్తి అవుతుందని గృలలో కనీసం 80 శాతం విద్యుత్తు వృధా అవుతుందని, సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా గృహాలలో కూడా ఇందనం వృధా కాకుండా చూడొచ్చని, ఇందన పరిరక్షణకై తగు చూనపలతో కూడిన కర పత్రాలను ఆయన ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు,ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం ఇఎలండ్ఎం నరసింహారావు, ఏరియా సర్వే అధికారి బాలాజీనాయుడు క్వాలిటీ ఆఫీసర్ యూసఫ్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథం, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం న్యూఢిల్లీలో నిరసన



ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణపై తెలంగాణ భవన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ జగన్ ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని కోరారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ మోసం చేసిందని, రానున్న పార్లమెంటులో, అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగ ఉపకులాలు తమ సత్తా చాటుతామని టీఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజుమాదిగ అన్నారు. ఆయన ధర్నాలో మాట్లాడుతూ పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకొని న్యాయమూర్తులు అనిల్ మిశ్రా, ఇందిరా బెనర్జీ సూచనలు, సలహాలను పాటించి రాష్ట్రాలు చేసుకున్నటువంటి వర్సీకరణ చేసుకోవచ్చని ఐదుగురి న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇవ్వడంతో తొమ్మిది మందిలో కూడిన అయ్యర్ బెంచ్ కూడా పంపించిందన్నారు. అయ్యర్ బెంచ్ తీర్పు వచ్చే వరకు పార్లమెంటులో రాష్ట్రాలు చేసుకునే చట్టాలను బిల్లు రూపకంగా తేవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కోర్టు మండిపడిందన్నారు. ధర్నా కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిసనోళ్ల బాలరాజుమాది, ఉపాధ్యక్షుడు గుండా రమేష్ మాది, జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ మాదిగ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని పలు పంచాయతీలలో నిర్వహిస్తున్న నర్సరీలను, క్రీడీ ప్రాంగణం, ఇంకుడు గుంతలు, మరుగుదోడ్ల నిర్మాణ పనులకు ఎంపీడీవో బాలరాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీవో కాలంగి శ్రీనివాస్, గ్రామ కార్యద్శి పవిత్ర, క్షేత్ర సహాయకులు లఖన్ తదతరులు పాల్గొన్నారు.

# కవులు సమాజ నిర్దేశకులు: ఎంపిపి

**ఆసక్తి రేపిన కవుల పరిచయ కార్యక్రమం**

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*



కవులు సమాజ నిర్దేశకులని, తెలుగు భాష సుసంపన్నం చేయడం కోసం ఎంతో కృషి చేశారని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో శతాధిక కవుల పరిచయ కార్యక్రమంను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిపి మాట్లాడుతూ ఎంతో మంది కవులు సామాజిక బాధ్యతను తమ భుజస్కందాలపై వేసుకొని సమాజానికి దిశా నిర్దేశం చేశారని అన్నారు. 100 మంది కవులను ఒకేవేదికపై విద్యార్థులతో పరిచయం చేయించడం విన్నూత్నంగా ఉందని అన్నారు. ప్రతీ విద్యార్థి ఒక్కో కవిని పరిచయం చేయడమే కాకుండా వారి కాలం నాటి సామాజిక పరిస్థితులను కవుల రచనా శైలిని, వారు వ్రాసిన పద్యాలను వివరించిన తీరు ఆసక్తిగా ఉందని అన్నారు. చరవాణిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ కవులను విద్యార్థులచే పరిచయం చేయించడం ద్వారా తెలుగు భాష పట్ల అవగాహన పెంచుతుందని, అంతేకాకుండా విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యుఎస్ ప్రకాషరావు మాట్లాడుతూ ప్రాచీన సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవులను విద్యార్థి దశలోనే తెలుసుకొని వారి గురించి ఒకే వేదికపై తెలపడం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థులు పరిచయం చేసిన కవుల వివరాలను తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పుస్తక రూపంలోకి తెచ్చి విద్యార్థులకు అందజేస్తానని అన్నారు. కార్యక్రమాలకు అధ్యక్షులుగా వ్యవహరించిన వారికి సత్కారాలు నిర్వహించి విద్యార్థులందరికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ క్రమంలో జాతీయ కథల పోటీల్లో బహుమతి సాధించిన సిద్ధాంతపు సాత్విక్ సాయి కుమార్‌ను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అభినందించి శాలువాతో సత్కరించి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టం రమ్య, ఎంపిటిసి వేముల భారతి, మోహన్‌రెడ్డి, చలపతిరావు, ఎంఆర్‌సి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన పొంగులేటి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడే ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసే విషయం తన దృష్టికి వచ్చిందని అయితే ఆ నాడు కొన్ని స్థానిక నిబంధనల వలన అది కార్యరూపం దాల్చలేదని అన్నారు. నేడు అవన్నీ తొలగిపోవడంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఇందుకు ఈ నాడు అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమ సమాజం కోసం ప్రతీ పేదవాడు ఈ దేశంలో మంచి స్థానంలో అన్ని అర్హతలు పొందాలని ఆయన కలలు గన్నారని అన్నారు. అటువంటి కలలు నెరవేర్చే దానిలో భాగంగా నా సోదరులకు, అక్కచెల్లమ్మలకు అన్ని వేళలా అండదండగా ఉంటానని తెలిపారు. ఇంతమంచి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. చివరిగా భవిష్యత్‌లో ఇంకా అనేక విషయాల గురించి ఈ వేదికపై ఉన్న తమ్ముళ్ళతో కలిసి నేను మీ దగ్గరకు వస్తానని, తప్పకుండా సమయమో సందర్భమో వచ్చినప్పుడు అన్ని విషయాలు మీతో చర్చించడం జరుగుతుందని తెలపడం కొస మెరుపు. అంతే కాకుండా తమ్ముడు జారె ఆదినారాయణ ఈ ప్రాంతంలో నోట్లో నాలికలా నడుస్తున్నారని కావున ఈయనను కూడా మీరు ఆశీర్వదించాల్సి ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, జక్కుల జగదీష్, రాంబాబు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రవాణా భత్యం అందజేత



*దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలోని దివ్యాంగ పిల్లలకు మంజూరి కాబడిన రవాణా భత్యంను ఎంఇఓ కీసరి లక్ష్మి గురువారం పంపిణీ చేయడం జరిగింది. గతనెల 25న కొత్తగూడెంలో జరగిన క్యాంప్‌కు మండలం నుండి 20 మంది దివ్యాంగులు హాజరు కాగా వారికి రవాణా భత్యంను అందజేశారు. వారిని మోటివేషన్ చేసి కొత్తగూడెం పంపించినందుకు గాను ముందుగా ఐఆర్‌సిలను ఎంఇఓ అభినందించారు. ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగ తల్లిదండ్రులను కోరారు. ఈ క్యాంప్‌కు హాజరైన వారికి రవాణా భత్యం అందించిన జిల్లా విద్యాశాఖ అదికారి సోమశేఖర శర్మ, కోఆర్డినేటర్ సైదులుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌పిలు ఆర్ సంతోష్, బి నాగలక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ మాగంటి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో సమీక్ష

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అదికారి కర్నాటి వెంకటేశ్వర్లు పలు రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఓటరు జాబితా అంశాలపై అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. బిఎల్‌ఓలు ఇటీవల ఓటరు జాబితా తప్పుల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఆధార్ అనుసంధానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈక్రమంలో ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, ప్రజలకు కూడా రాజకీయ పార్టీల నాయకులు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సెమీక్రిస్‌మస్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

పట్టణ సమీప పేటమాలపల్లిలో బేతస్థ గ్రేస్ మందిర్‌లో జరిగిన సెమీ క్రిస్‌మస్ వేడుకల్లో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో పాస్టర్ ప్రేమసేవ్ ఆధ్వర్యంలో ప్రార్థనా మందిరంలో జరిగిన కార్యక్రమంలో, కేక్ కట్‌చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు, టిపిసిసి కోఆప్షన్ సభ్యురాలు వగ్గెల పూజ, బూసి పాండురంగ, మరియమ్మ, ఏసుమణి, మహేష్, బాలయ్య, రమాదేవి పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పొట్టిశ్రీరాములు సెంటర్‌లో గల శ్రీరాములు విగ్రహానికి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చేసిన సేవలు తెలుగు జాతి మరువలేనిదని పలువురు ఆర్యవైశ్యులు అన్నారు. 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులు బాసి అమరుడైనారని అన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం ప్రతీ ఒక్కరూ ఐక్యంగా పోరా డాలన్నారు. ఈ కార్యక్రమంలో శీమకుర్తి వెంకటేశ్వరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, కొణిజర్ల ఉమామహేశ్వరావు, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబు, కలకోటి లక్ష్మినారాయణ, కంచర్ల రామారావు, రామ్మోహన్‌రావు, సుమాకర్, వెంకట్రావు, సత్యవరపు సంపూర్ణ, సత్తిబాబు, సాయిబాబ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## టిడిపి బహిరంగ సభకు తరలి రావాలి

*దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

ఈనెల 21న ఖమ్మంలో జరగబోయే తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభకు తరలిరావాలని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కాట్రం స్వామిదొర పిలుపు నిచ్చారు. గురువారం చలమప్పగూడెంలో బహిరంగ సభపై జన సమీకరణ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమ య్యారు. ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు హాజరౌతారని అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీను, అంకోలు వెంకటేశ్వరావు, బండారు కొర్రజులు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ టెస్ట్

*దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

తెలంగాణ గణిత సమాఖ్య(టిఎంఎఫ్)ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి గణిత సామర్థ్య పరీక్ష నిర్వహించారు. స్థానిక హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన 35 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఎంఇఓ కీసరి లక్ష్మి మాట్లాడుతూ గణితంలో చురుకుగా ఉన్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. గణితంలో ప్రతిభ చూపే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అనంతరం ఈ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఇందుల్లో ఇంగ్లీష్ మీడియం నుండి జశ్వంత్ మొదటి బహుమతి, తెలుగు మీడియం నుండి వి సిద్ధు మొదటి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌ఎన్ మండల అధికారి పి జగపతి, హెచ్‌ఎం మస్తాన్ అలీ, టిఎంఎఫ్ మండల కార్యదర్శి బి వినోత్, విజయశేఖర్‌రెడ్డి, ప్రసాద్, నరేష్, శ్రీనివాసరావు, శ్యామల పాల్గొనానరు.

## పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన అడిషనల్ డిజిపి



*దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అప్పారావుపేటలో గల పామాయిల్ ఫ్యాక్టరీని గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మగారాన్ని పరిశీలించి గెలల దిగుమతి, క్రషింగ్ విదానాన్ని తెలుసుకున్నారు. అదే విధంగా పామాయిల్ రైతులతో మాట్లాడి సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట ఎస్‌ఐలు శ్రావణ్‌కుమార్, రాజేష్ కుమార్, కర్మాగార సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, మెచ్చాలకు ఎంపిపి ధన్యవాదాలు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాలకు బిటిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావులకు మండల ప్రజల తరపున ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి గురువారం ఓ ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గిట్టుబాటు ధర కల్పించటమే లక్ష్యంగా దాన్యం కొనుగోలు కేంద్రాలు



కారేపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు దరను కల్పించటమే లక్ష్యంగా దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్‌లు అన్నారు. సింగరేణి మండలం విశ్వనాధపల్లి, సీతారాంపురం గ్రామాలలో సహకార సంఘం ఆద్వర్యంలో గురువారం ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులు బారిన పడకుండా నేరుగా ధాన్యం కొనుగోలుకేంద్రా ల వద్దకు తీసుకవచ్చి విక్రయిస్తే పంటకు మద్దతు ధర లభిస్తుందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేసుకునే విధంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రబుత్వం దేశంలో ఏ ప్రాంతంలో లేని విదంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలకు నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నా ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇబ్బంది లేకుండా పాలన కొనసాగిస్తుందన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రం మోకాలడ్డుతుందని అయినా రైతు శ్రేయస్సు దృష్టా ్య ఆర్దికంగా ప్రభుత్వానికి భారమైన ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలలోనే విక్రయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తెరాస అద్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, రైతుబంధు కో ఆర్డినేటర్ గుగులోతు శ్రీనునాయక్, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర ్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు మారు సక్రు, మొగలి ఆదినారాయణ, ఎంపిటిసిలు పెదబోయిన ఉమాశంకర్, బానోతు రమేష్, సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ అయిలయ్య, మర్స కట్ల రోశయ్య, డేగల ఉపేందర , వాంకుడోతు నరేష్, నాయకులు బత్తుల శ్రీనివాసరావు, బానోతు సక్రు, సిఇఎ బి హన ్మంతరావు, ఎఇవోలు షహీనాబేగం, ప్రమీల, రైతుబందు గ్రామ కోఆర్డినేటర్ వడ్డే రమేష్, రైతులు వెంకటేశ్వర్లు, రామారావు, కొనుగోలు కేంద్రం ఇ ంచార్జిలు దమ్మాలపేట నాగేశ్వరరావు, ఉండం సాంబశివరావు

# పసికందు మృతి ఎవరి తప్పిదం..?- -రిపోర్టులు పరిశీలించకుండానే వైద్యమా..

### -ఈ ఘటనకు ఎవరు బాద్యులు..

### -న్యాయం చేయండి : ఆదివాసీలు





కారేపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

విధుల నిర్వహణలో ఉన్న వైద్యసిబ్బంది నిర్లక్ష్య ఫలితంగా సరైన సమయంలో వైద్య సేవలు అందకపోవడంతో పాటు ఆలస్యంగా వైద్యం జరిగిన క్రమంలో కొన్ని గంటల తరువాత పసికందు మృతి చెందితే ఈ ఘటనకు బాద్యులెవరు.. ప్రభుత్వ వైద్యశాలలో అవగాహన లేకుండా ప్రసవాలు చేస్తున్నసిబ్బంది వివిధ కారణాలతో ఈ ఏడాదిలో ముగ్గురు శిశువులు మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో వెలుగులోకి వచ్చింది. కార్పోరేట్ స్థాయి వైద్యసేవలను క్షేత్రస్తాయి ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చామని తెలుపుతున్నా అత్యవసర సమయాల్లో వైద్యసేవలు అందకపోవడం సంఘటనలు జరిగిన తరువాత విచారణ నిర్వహించి బాద్యులెవరో గుర్తించడం షరా మామూలైంది. మండల పిహెచ్‌సికి ఈనెల 5న తెల్లవారుఝామున మండల పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన జజ్జర అనూష పురిటినొప్పులతో బాధపడుతూ వచ్చింది. దీంతో డ్యూటీలో ఉన్న ఎఎన్ఎం గర్బిణీకి సంబందించిన వైద్య నివేదికలను పరిశీలించకుండానే వైద్య సేవలు ప్రారంబించారు.

గర్బిణీకి ఆ సమయంలో పురిటి నొప్పులు రాకపోవడంతో గర్బిణీ ఇబ్బందులకు గురయ్యింది కొద్దిసేపటి తరువాత 108కు సమాచారం అందగా వారి సహకారంతో ప్రసవించిన మహిళను పిహెచ్‌సిలోనే ఉంచి శిశువును ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించిన క్రమంలో రెండు రోజుల తరువాత పసికందు చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించి తల్లిదండ్రులకు అప్పగించారు దీంతో అనూష బంధువులు వైద్యసిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని గురువారం ప్రబుత్వ వైద్యశాలకు వచ్చి సిబ ్బందిని నిలదీసారు. తమకు న్యాయం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం నేతలు బాధిత కుటుంబసభ్యులు వైద్యసిబ్బందితో మాట్లాడారు. మండల వైద్యాధికారి హన్మంతరావు మాట్లాడుతూ పిహెచ్‌సికి అనూష కాన్పు కోసం వచ్చిన విషయం డ్యూటీలో ఉన్న సిబ్బంది తన దృష్టికి తీసుకరాలేదని తేల్చి చెప్పారు.

# నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వైరా,డిశెంబర్15,ప్రభాతవార్త:

లయన్ పులి కృష్ణార్జున్‌రావు, లావణ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్బంగా 36మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలను, వృద్ధులను ప్రతిఒక్కరూ ఆదుకొని చేయూతనివ్వాలని అన్నారు. ప్రతిఒక్కరూ సేవల్లో భాగస్వాములై సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలనిన్నారు. ఆపదలో ఉన్నవారికి క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూతనిచ్చి లయన్స్‌క్లబ్ అండగా ఉందని అన్నారు. జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా చలికాలంలో ప్రతి సేవా కార్యక్రమాల్లో వృద్ధులకు దుప్పట్లు అందిస్తామని తెలిపారు. మున్ముందు కూడా క్లబ్ ద్వారా విస్తృతం సపేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేశ్, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని సునీత, వై. బుచ్చిరామారావు, పెనుగొండ ఉపేంద్రరావు, లయన్స్ సభ్యులు కొత్తా వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, చింతలపూడి వెంకటేశ్వరరావు, వజినేపల్లి చక్రవరినత, నంబూరి విజయలక్ష్మి, ఏపూరి రాజారావు, నల్లబోలు వెంకటరెడ్డి, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 63.16శాతం నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు



కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో నర్సరీలలో బ్యాక్ ఫిల్లింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయితీలు ఉండగా వాటిలో 23 పంచాయితీల్లో నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు కొనసాగుతున్నాయని ఎంపీడీవో పీవిఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి గురువారం తెలిపారు. ఇప్పటికే 63.16శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. 206000 లక్ష్యం కాగా 130100 పూర్తి అయిన్నట్లు వారు వెల్లడించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం విజయవంతమే లక్ష్యంగా ఇప్పటి నుండే కృషి చేస్తున్నట్లు తెలిపారు. హరితహారం మణిహారం అన్నారు. మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారమన్నారు. మొక్కల పెంపకం, సంరక్షణపై పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కారేపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన విద్యావకాశాలు అందించే క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య కొనసాగుతుందని మాదారం సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ అన్నారు. మాదారం పంచాయతీలోగల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఏకరూప దుస్తులను సర్పంచ పంపణీ చేసారు. ప్రతి ఏదాది పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ. 10వేలను అందజేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులు తమ పిల్లలపై ధృష్టి సారించి వారి పురోగతిని ఎప్పటికపుడు తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు ఎంత బాధ్యత ఉందో విద్యార్థులపై తల్లిదండ్రులకు కూడా అంతే బాధ్యత ఉందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది నేడు ఉన్నత స్థాయిలో ఉపాధి అవకాశాలు పొందారన్నారు. పాఠశాల పురోగతి విషయంలో ఉపాద్యాయులు బాధ్యతాయుతంగా తమ విదులను నిర్వహించడమే గాకుండా సమయపాలన పాటంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి నరేష్, హెచ్‌ఎం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజేశ్వరికి పలువురి నివాళి



వైరా,డిశెంబర్15,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరికి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. కొండకొడిమ గ్రామంలో రాజేశ్వరి దశదిన కర్మకు హాజరైన నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీఎల్పీ నేత భట్టీవిక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి, పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండి కేశవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, మంత్రి పిఎ చిరుమామిళ్ళ కిరణ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైరనమన్ డోలె లక్ష్మీప్రసన్న, కూరాకుల వలరాజు, బత్తుల మురళి, షేక్ షకీనా, లింగాల కమల్‌రాజు, మందడపు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## భారతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కూనంనేని

వైరా,డిశెంబర్15,ప్రభాతవార్త:



వైరాలో సిపిఐ నాయకురాలు అడపా భారతి మరణించిన విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు భారతి నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, యర్రా బాబు, యామాల గోపాలరావు, మండల కార్యవర్గ సభ్యులు కొండా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జేవీఆర్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**సత్తుపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ జేవీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రధానాచార్యులు పానెం రామచంద్రరావు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. బంగారి, శ్రీనివాస్ సరైన్, ఎన్‌సీసీ విభాగాధిపతి కె. మధు ల ఆధ్వర్యంలో సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం. ప్రభాకర్‌రెడ్డి మరియు సభ్యులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సభ్యుల సహకారంతో మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివారావు పాల్గొన్నారు రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తకణాలు ఉత్పత్తయి శరీరంలో కొత్త రక్తంవస్తుందని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. సంవత్సరంలో ఒక సారైన రక్తదానం చేయడం మంచిదన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు మాట్లాడుతూ రక్తదానం చేయ డం వల్ల ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చని ఇందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్యాధికారి డా. నర్సింహారావు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థుల ద్వారా ఆస్పత్రి విభాగం వారు 60 యూనిట్ల రక్తం సేకరించారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు కోడుగుడ్లు, పండ్లు, పండ్ల రసాలు అందజేశారు. ఇందులో భాగంగా అనుబంధ విభాగమైన రెడ్ రిబ్బన్ క్లబ్ ఇంకా ఐ క్యూ ఏసి కో ఆర్డినేటర్ డా. విజయ్ కుమార్, అధ్యాపకులు ఎం. రాంబాబు, జి . వీరారెడ్డి, డా. బి. ఎం.వినోద్ కుమార్, షేక్. పీర్ సాహెబ్, సిహెచ్. చెన్నారావు, జె. వీరన్న అధ్యాపకేతర బృంధం తదితరులు పాల్గొన్నారు.

# లంకపల్లిలో తపాలా ఖాతా అవగాహన సదస్సు



**పెనుబల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త** ప్రతి ఇంటికి తపాలా ఖాతా ఉండాలనే లక్ష్యంతో సత్తుపల్లి పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలో చేపట్టిన తపాలా ఖాతా అవగాహన సదస్సులు గురువారం లంకపల్లి గ్రామంలో సత్తుపల్లి పోస్టల్ ఇన్స్‌పెక్టర్ కోరే ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. లంకపల్లి గ్రామంతో పాటు గొల్లగూడెం, గురువాయిగూడెం, శ్రీనివాసపురం, కొత్త లంకపల్లి గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. తపాల శాఖలో అమల్లో ఉన్న వివిధ రకాల పథకాలు, సేవల గురించి వివరించారు. వీటితో పాటు ఇన్సూరెన్స్, ఇండియా పోస్ట్ పేమెంట్స్, బ్యాంక్ ద్వారా అందించే వివిధ రకాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా తపాలాశాఖ వారు కొత్తగా ప్రవేశపెట్టిన సంవత్సరానికి రూ. 399/-లతో రూ. 10 లక్షల ప్రమాద జీవిత భీమా గురించి వివరించారు. గ్రామంలోని ప్రజలందరూ పోస్ట్ ఆఫీస్‌కి రావడం అలవాటు చేసుకోవాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకమైన పథకంలో చేరాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్‌తో పాటు మెయిల్ ఓవర్సీర్స్ కోటేశ్వరరావు, చంటి, బిపిఎంలు, గౌస్‌పాషాలతో పాటు ఇతర సిబ్బంది నరసింహారావు, మహేష్, దినేష్, ఆషిక్, జయరాజు, వేణు, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మానవతారాయ్ పర్యటన



**కల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త** టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ గురువారం కల్లూరు మండలంలో పర్యటించారు. ఎర్రబోయినపల్లిలో మునగా శ్రీను కుమార్తె హారిక వివాహ ప్రధాన కార్యక్రమంలో పాల్గొని హారికను ఆశీర్వదించారు. బీరవల్లి రాంబాబు మామ తాళ్ళ పొట్టెయ్య జ్ఞాపకార్థ కూటమికి హాజరై పొట్టెయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన వెన్ను నొప్పితో బాధపడుతున్న తాళ్ళ జోజిని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. కల్లూరు అంబేద్కర్‌నగర్‌లో మృతిచెందిన గుంటక రాధమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కప్పలబంధంలో జరిగిన రాయల పిచ్చమ్మ దశదిన కర్మకు హాజరై పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఐఎన్‌టీయూసి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరి రావి నాగేశ్వరరావు, ఎక్కిరాల వీరయ్య, ఐ. కృష్ణ, ఫజల్‌బాబా, దామాల రాజు, లక్కిరెడ్డి గోపిరెడ్డి, తేళ్ళూరి లాలయ్య, ఎక్కిరాల పిచ్చయ్య, తాళ్ళ కృష్ణ, భూక్య శివానాయక్, బాజిబాబా, జానీపాషా, గుగులోత్ సీతారాములు, ఆరెంపుల జయరాజు, ఎక్కిరాల వెంకటేష్, గుగులోత్ కృష్ణ, పాగా బాబూరావు, మోరుబోయిన ప్రసాద్ యాదవ్ తదితరులున్నారు.

# 18న ఖమ్మానికి తరలిరండి

**సత్తుపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న టియుడబ్ల్యూజే హెచ్-143 యూనియన్ మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు తోట కిరణ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న యూని యన్‌ను బలోపేతం చేయాలని కోరారు. సైదుద్దీన్ మాట్లాడుతూ టియుడబ్ల్యూజే యూనియన్‌జర్నలిస్టుల పక్షపాతిగా వ్యవహరిస్తుం దన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో అందించినసేవలు అభినందనీయ మన్నారు సీనియర్ జర్నలిస్టు భీమిశెట్టి రాము మాట్లాడుతూ యూనియన్ కార్యక్ర మాలు నిబద్ధతతో ఉన్నాయని, జిల్లా మహాసభలను జయప్రదంచేయాలని కోరారు. టియుడబ్ల్యూజే.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్. బాలకృష్ణ సంఘీభావన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు జమ్ముల రాజేష్‌రెడ్డి, బొల్లిపోగు సురేష్, నర్రా అరుణ్, షైదుద్దీన్ , రాజ, పూరెటి శ్రీను, ఐ. శ్రీనివాసరావు, ఈదుల రమేష్, బేతి ఆనంద్, నల్లంటి మోహన్, రామా రావు, ఉమ, లంక రాజేష్, మున్నా, జె. శ్రీని వాసరావు, అశోక్, రామప్రసాద్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**పెనుబల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పార్థసారథిపురం, మండాలపాడు గ్రామాలలో శుక్రవారం ఉదయం జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు పాల్గొననున్నారని టీఆర్ఎస్ పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు తెలిపారు.కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని కోరారు.

# సీఎంను కలిసిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**



న్యూ డిల్లీలోని నూతనంగా ప్రారంభించిన భారత రాష్ట్ర సమితి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ దేశ వ్యాప్తంగా పార్టీని విస్తరింపజేయాలని సీఎం కేసీఆర్ ఆలోచనకు అనుగుణ గా తాము సైతం అంటూ ఎమ్మెల్యే సండ్ర ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు , వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావుతో కలిసి కేసీఆర్‌ను నూతన కార్యాలయం వద్ద కలుసుకొని తమ సంఘీభావం తెలిపారు.

## నెలకు 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలి

**సత్తుపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఓపెన్ కాస్టు గనుల నుంచి నెలకు 10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని హైదరాబాదు జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కె. సూర్యనారాయణ , కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌లు అధి కారులకు సూచించారు. గురువారం సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు మరియు ఈపీసీ అండ్ సీహెచ్‌పీ (కోల్ హ్యాడ్లింగ్ ప్లాంట్ )ను వారు సందర్శించడం జరిగింది. అంతరం జేవీఆర్ ఓసీ, సుశి ఆఫ్ లోడింగ్, జీకెఆర్ 1 అండ్ 2 యాజమాన్యంతో సమావవేశమైఓబి తొలగింపు, బొగ్గు ఉత్పత్తి గురించి చర్చించడం జరిగింది. ఈ సంవత్సరం నిర్దేశించి ఓబీ తొలగింపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్న ఎట్టి పరిస్థితులలోనైనా సాధించి తీరాలని జీఎంలు సూర్యనారాయణ, జె. రమేష్‌లు ఆదేశించారు. నెలకు 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలని ఈ నాలుగు నెలలో 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరగాలని జీఎం లు సూచించారు. వారి వెంట జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్ . వెంకటాచారి, కిష్టారం ఓసీ పీఓ నర్సింహాచారి, డీజిఎం మార్కెటింగ్ పి. శ్రీనివాస్, ఎస్ఓఎం బంగారు శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, జేవీఆర్ ఓసీ కిష్టారం వెల్ఫేర్ అధికారులు దేవదాస్,, స ందీప్‌లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## కేరళ ఆర్థిక మంత్రిని కలిసిన సిపిఎం నేతలు

**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 15**



కేరళ రాష్ట్ర ఆర్థిక మంత్రి బాలగోపాల్‌ను మండల సిపిఎం నేత తాతా భాస్కర్ రావు గురువారం కేరళలో మర్యాదపూర్వకంగా కలిసారు. కేరళ రాష్ట్రంలో సిపిఎం ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాదినేని రమేష్, బానోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం విద్యార్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీటు

**తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 15**



మండల పరిదిలోని లక్ష్మీపురంకు చెందిన గుర్రాల నర్సి రెడ్డి కుమారుడు సాయిరామకేశవరెడ్డికి హైదరాబాద్ జయశంకర్ వ్యవసాయశాఖ యూనివర్శిటిలో సీటు లభించింది. చదువులో ఉన్నతస్థాయి లక్ష్యంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 1 నుండి 7 వరకు తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో చదివి ,తరువాత కల్లూరు ప్రతిభ విద్యాలయంలో పదో తరగతి పూర్తిచేసి అగ్రిసెట్ రాసి మధిరలో గల అగ్రికల్చర్ డిప్లోమాలో సీటు సంపాదించి అది పూర్తయిన వెంటనే ఉన్నత చదువుకు చేసే ప్రయత్నంలో ఈ సీటు లభించింది. ఇలా ఉన్నత సా_యికి ఎదుగుతున్న సాయిరామకేశవరెడ్డిని గ్రామసర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్ధిని పలువురు గ్రామస్తులు కూడా అభినందించారు.



## చంద్రబాబు బహిరంగసభను విజయవంతం చేయండి

**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 15**

టిడిపి ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగే చంద్రబాబు బహిరంగసభను విజయవంతం చేయాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర, మండల పార్టీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు. రింగ్‌రోడ్ సెంటర్‌లో చంద్రబాబు పర్యటన విజయవంతం కోసం ప్రచారరథాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెదెపా ఓట్లతో గెలిచిన నాయకులు టిడిపికి రాజీనామా చేసి వెళ్లిపోయారని అంత మాత్రాన పార్టీకి వచ్చిన ఇబ్బందేమీ లేదని ఖమ్మం జిల్లాలో తల్లాడ టిడిపికి కంచుకోటగానే ఉందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, దుగ్గిని వెంకటేశ్వర్లు, దిరిశాల నాగేశ్వరరావు,ఎండి బాబు, కృషా ్ణర్జున్, కొమ్మినేని రాము, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కొమ్మినేని సత్యనారాయణ, ఎన్ సురేష్, రావూరి రవి పాల్గొన్నారు.



## 59 జీఓ ప్రకారం అర్హులైన వారందరికీ డిమాండ్ నోటీస్‌లు

**కల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

కల్లూరె రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో ఆక్రమణ, సక్రమణ చేసేందుకు గత రెండు నెలల క్రితం ఇంటింటి సర్వే అధికారులు చేశారు. 59 జీవో ప్రకారం 1263 మందిని అర్హుల జాబితాగా ఎంపిక చేశారు. వారిలో సర్వే ప్రకారం అర్హులను ఎంపిక చేసి, వారికి పట్టాలు ఇచ్చేందుకు డిమాండ్ నోటీసులు జారీచేసినట్లు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు.

# సర్పంచ్‌లపై ఉప సర్పంచ్‌ల పెత్తనం

**చెక్కులపై సంతకాల కోసం ఉప సర్పంచుల చుట్టూ ప్రదర్శనలు**

**చెక్కులపై సంతకాలు చేస్తే మాకేంటి...? అంటూ ఉప సర్పంచ్ ప్రశ్న..?**

**బిల్లులు రాక అప్పులు ఊబిలో గ్రామ సర్పంచ్‌లు**



*ముదిగొండ,డిసెంబర్ 15, ప్రభాతవార్త :* మండలంలోని గ్రామ సర్పంచ్‌ల పరిస్థితులు రోజురోజుకీ అధ్వానంగా మారుతుంది. ఒకవైపు చేసిన పనులకు బిల్లులు రాక మరోవైపు చేసినటువంటి పనికి ఎప్పటికో బిల్లు వచ్చిన చెక్కులపై సంతకం పెట్టడానికి ఉప సర్పంచ్‌ల చుట్టూ తిరగలేక సర్పంచులు ఎవ్వరికి చెప్పాలో తెలియక మనోవేదనకు గురౌతున్నారు. తెలంగాణలో 2019 జనవరిలో గ్రామ పంచాయితీ సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వాతంత్రులు ఎన్నికలలో విజయం సాధించి గ్రామ పంచాయితీలకు ఎంతో కొంత సేవ చేయాలని ఆశతో గెలిచిన సర్పంచులకు తెలంగాణ సర్కారు షాక్ ఇచ్చింది. గ్రామ పంచాయితీకి వచ్చే నిధులు పంచాయితీకి ఉపయోగించాలంటే ఆ నిధులు తీయడానికి వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తికి కూడా చెక్ ఫవర్ ప్రకటించింది. దీనితో ఒక్కసారిగా ఎన్నికలలో సర్పంచులుగా గెలిచినవారు కొంత ఆందోళన చెందారు. అయినా గాని గ్రామాభివృద్ధికి పంచాయితీ పాలకవర్గం సమిష్టిగా కృషి చేసి గ్రామ అభివృద్ధికి పంచాయితీ పాలకవర్గం సమిష్టిగా కృషి చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుదామని ప్రమాణం చేశారు. ప్రమాణం చేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వానికి చెందిన ఏ పని చేసిన ముందు పెట్టుబడి పెట్టి తర్వాత సంబందించిన ఇంజనీరుతో ఎంబిల రూపంలో పనిని చూపించి అధికారులకు ఎంబిలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రభుత్వం నుండి నిధులు మంజూరైనప్పుడు గ్రామ పంచాయితీ నుండి తీసుకోవడానికి చెక్కుపై సర్పంచ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఉప సర్పంచ్ సంతకం చేయాల్సి ఉంటుంది. ఇలాంటి అప్పుడే సర్పంచులకు అసలు తిప్పలు మొదలౌతున్నాయని సర్పంచ్ కార్యదర్శి చెక్కుపై సంతకం చేసిన తర్వాత ఉప సర్పంచ్ సంతకం కోసం నెలలు తరబడి తిరగాల్సి న పరిస్థితి ఉంటుందని గట్టిగా అడిగితే నేను సంతకం పడితే నాకేంటీ...? అని ప్రశ్నింస్తున్నారని సర్పంచులు వాపోతున్నారు. తెలంగాణ ప్రభ/త్వం వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, క్రీడా ప్రాంగణం, రైతు వేదికలు, వీటన్నింటినికి సర్పంచులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడులు పెట్టి పనులను పూర్తి చేసి అదికారులకు నివేదిక సమర్పించగా ప్రభుత్వం నుండి ఆ నిధులు సంత్స రానికో సంవత్స రంన్నరకో నిధులు వచ్చినప్పటికీ అవి తీయాలంటే ఉప సర్పంచ్‌ల చేతివాటం ఎక్కువ అవుతుందని, అప్పులు తెచ్చి పనిచేసిన తృప్తి కూడా ఉండటం లేదని వాపోతున్నారు. ఇది ఇలానే ఉంటే రాబోయే రోజులలో సర్పంచులుగా పోటీ చేయడం కంటే వార్డు నెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్‌గా ఉండడమే మేలని సర్పంచులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ఏ పని చేయ్యకపోయినా...? ఉన్నతాధికారులు సర్పంచులనే ప్రశ్నిస్తున్నారు. వారిని సస్పెండ్ చేస్తామంటూ బెదిరిస్తున్నారు. కానీ సర్పంచ్‌తో సమానంగా చెక్ పవర్ ఇచ్చిన ఉప సర్పంచ్ మాత్రం హాయిగా పంచాయితీ గురించి ఏమీ పట్టనట్టుగా ఉంటూ బిల్లు వచ్చేసరికి నాకంటే అంటూ సర్పంచులపై చేస్తున్నారు. నేను చెక్కు మీద సంతకం పెట్టకపోతే నీకు నిధులు రావు.... నాకెంతో కొంత ఇస్తేనే చెక్కుపై సంతకం పెడతా అని సర్పంచుల్ని బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారని సర్పంచులు వపోతున్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని ప్రమాణం చేసి ఇప్పుడు మాత్రం అభివృద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచులు వాపోయారు.

# టియుడబ్ల్యూజే జిల్లా మహాసభను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:* ఈ నెల 18వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా మహసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా నాయకుడు కొల్లి హరీష్‌బాబు పిలుపు నిచ్చారు. టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నేలకొండపల్లి నందు

ఆసంఘం పాలేరు డివిజన్ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొల్లి హరీష్‌బాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే యూనియన్ ఒక్క టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) మాత్రమేనని ఆయన చెప్పారు. రూ.200 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమనిధిని ఏర్పాటు చేసారని ఆయన చెప్పారు. ప్రమాదవశాత్తు చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయంతో పాటు కుటుంబానికి ఫెన్షన్ ఇస్తుందని ఆయన చెప్పారు. ఈ జిల్లా మహసభకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, ఎంపిలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డితో పాటు జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారని ఆయన చెప్పారు. ఈ మహసభకు పాలేరు డివిజన్ నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఎన్‌డి కర్ణ, ప్రధాన కార్యదర్శి నంద్యాల ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వనం అచ్యుతరామారావు, ప్రధాన కార్యదర్శి తాతా హనుమంతరావు, సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వీరస్వామి, నాగరాజు, హనుమంతరెడ్డి, ఎన్‌వి రమణ, ఎల్లుట్ల సైదులు, గురుమూర్తి, రాము, చిర్రా ముక్కంటి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, శివాజీ పాల్గొన్నారు.

# తెలంగాణలో కాషాయ జెండాను ఎగరనివ్వం

## సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం



*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :* రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీ పార్టీని ఓడించేందుకు ముందుకి వచ్చే అన్ని శక్తులతో కలిసి ముందుకు వెళ్తామని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన గురువారం సీపీఎం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ.... మత విద్వేశాలను రెచ్చగొడుతున్న కాషాయ జెండాను తెలంగాణ రాష్ట్రంలో ఎగరనివ్వమన్నారు. భారతీయ రాష్ట్ర సమితి కూడా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడిన బీఆర్ఎస్‌తో కూడా కలిసి పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమున్న తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీని ప్రజలు కచ్చితంగా వ్యతిరేకిస్తారని మునుగోడు ఉప ఎన్నికల్లో నిరూపించబడిందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోను అలాంటి ఫలితాలే వస్తాయని ఆశాబావం వ్యక్తం చేశారు. పొత్తు ఉన్నా లేకున్నా పాలేరు నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థి పోటీ చేస్తాడని కార్యకర్తలు అందరూ సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలు గ్రామాల్లోని వివిధ రాజకీయ పార్టీల నుంచి 98కుటుంబాలు తమ్మినేని వీరభద్రం సమక్షంలో సీపీఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, అంగిరేకుల నర్స య్య, నాగేశ్వరరావు, పద్మనాభల సుధాకర్, రమేష్, వెంకట్రావు, చల్లా వెంకటేశ్వర్లు, పప్పుల ఉపేందర్, రవి, రమణ, నాగభూషణం, వీరస్వామి, ఆనందరావు పాల్గొన్నారు.




# హస్పిటల్ సమస్యల పై ధర్నా



*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:* నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, హస్పిటల్‌లో తగినంత మంది డాక్టర్‌లను, ఇతర వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గురువారం నేలకొండపలి ్లలోని పిఎస్సార్ సెంటర్ నందు గల ప్రధాన రహదారి పై బైటాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హస్పిటల్‌లో ఎనిమిది మంది డాక్టర్‌లు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారని, మిగతా డాక్టర్‌లను, వైద్య సిబ్బందిని నియమించాలని వారు నినాదాలు చేసారు. హస్పిటల్ సమస్యలను పరిష్కరించకపోతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు మాగం సైదులు, రాయపూడి శ్రీనివాసరావు, మామిడి కృష్ణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, గండు జానయ్య, చిట్లా సైదారెడ్డి, భూక్య రవి, చింతపల్లి మట్టయ్య, దేవరపల్లి భాస్కరరెడ్డి, బాజా శ్రీను, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, కుక్కల నరేష్, బాలాజీ, వీరబాబు, సతీష్, సాయినవీన్, తాతా అఖిల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.మహాసభలను విజయవంతం చేయండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:* ఈ నెల 20వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహసభలను విజయవంతం చేయాలని నేలకొండపలి ్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మందడపు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని సుందరయ్య చౌక్ నందు మహసభల కరపత్రాలను, పోస్టర్‌లను వ్యవసాయ కార్మికులతో కల్సి ఆయన విడుదల చేసారు. అనంతరం, మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మందడపు మురళీకృష్ణ మాట్లాడుతూ మహసభల ప్రారంభం రోజున లక్ష మందితో మహప్రదర్శన, రెండు లక్షల మందితో బహిరంగసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ మహసభలలో ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులు, వలస కార్మికులు, కౌలు రైతుల సమస్యలు, వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితుల మెరుగు కోసం, రైతు సమస్యల పరిషా ్కరం కోసం చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మున్నంగి లక్ష్మీ, కూచిపూడి శ్రీదేవి, ఉమా, వెంకటనర్స మ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## లాల్యతండా పంచాయతీలో రికార్డుల తనిఖీ

**కామేపల్లి:** కామేపల్లి మండలం లాల్యతండా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఈజీఎస్‌కు సంబంధించిన ఏడు రకాల రిజిస్టర్లను పర్యవేక్షించారు. నర్స రీ, పల్లె ప్రకృతి వనం, క్రీడ మైదానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ధారావత్ చరణ్, పంచాయితీ, ఈజీఎస్ సిబ్బంది, కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల పనితీరు ప్రశంసనీయం

## - డీజీపీ మహేందర్‌రెడ్డి



కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త: మావోయిస్టు రహిత తెలంగాణే పోలీసుల లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీసు అధికారులతో ఆయన సమీక్షించారు. హైదరాబాద్ నుంచి హెలీక్యాప్టర్ ద్వారా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం చేరుకున్న డీపీజీకి జిల్లా ఎస్పీ వినీత్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతనంగా తయారు చేసిన క్రీడా మైదానం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. డీజీపీతో పాటు అడిషనల్ డీజీపీ గ్రేహౌండ్స్ శ్రీనివాసరెడ్డి, నార్త్‌జోన్ అడిషనల్ డీజీపీ నాగిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ మహేష్ చంద్రా లడ్డా, ఎస్ఐబీ ఆపరేషన్స్ చీఫ్ ప్రభాకర్‌రావులు కూడా సమీక్షలో హాజరయ్యారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ... తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పనిచేసే పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అక్కడ ప్రజల సహకారంతో మావోయిస్టు వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. సీఆర్‌పీఎఫ్ పోలీసులతో సమన్వయం పాటిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల కదలికలపై సీసీ కెమేరాలతో పర్యవేక్షణ నిఘా ఏర్పాటు చేసి తెలంగాణలోకి నిషేధిత మావోయిస్టులు ప్రవేశించకుండా అరికట్టడంలో ఈ రెండు జిల్లాల పోలీసు అధికారులు సిబ్బంది సఫలీకృతం అవుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల ప్రజలకు కూడా అందే విధంగా విద్య, వైద్యం, రోడ్లు లాంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా పోలీసులు ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, కొత్తగూడెం ఓఎస్డీ సాయిమనోహర్, ములుగు ఓఎస్డీ గౌస్ అలాం, అడిషనల్ ఎస్పీ శోభన్‌కుమార్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, ములుగు ఏఎస్పీ అశోక్ కుమార్, ఏటూరు నాగారం ఏఎస్పీ సుధీర్ కేకర్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్‌లు పాల్గొన్నారు.



# చర్లలో కలెక్టర్ పర్యటన

## -ప్రభుత్వ హాస్పటల్ పరిశీలన

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గురువారం సందర్శించారు. మొదట మండల కేంద్రంలోని వైద్యశాలలో సుమారు కోటి నలభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మితం అవుతున్న ఎన్‌సిహెచ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్పిటల్‌కి వచ్చే రోగుల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొయ్యూరు సిహెచ్‌సీ సందర్శించి యునైసెఫ్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం రికార్డులను పరిశీలించగా సరిగా అప్ డేట్ లేకపోవడంతో సిబ్బందిని మందలించారు. రోగులకు సత్వర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శిరీష, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వో రాజ్‌కుమార్, తహసీల్దార్ భరణిబాబు, వైద్యాధికారి శ్రీధర్, ఎపి ఎంవో చింతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో గ్రీనరీ పనులు పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



ఖమ్మం, డిసెంబర్ 15, ప్రభాతవార్త : సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ సురభితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గ్రీనరీ పనులు పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్రిమెంటులో సూచించిన ప్రకరం గ్రీనరీ పనులు, మొక్కలు నాటడం చేయలన్నారు. ప్లాన్ ప్రకారం ఏఏ మొక్కలు ఎక్కడ నాటాలో కలెక్టర్ పరిశీలించారు. గ్రీనరీకి సంబందించి మొక్కలు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. నాటడం, సంరక్షణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లిఫ్టుల ఏర్పాటు పూర్తి అయినట్లు ఆయన అన్నారు. మిగులు పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీలో జిల్లా ఉద్యానవన అధికారిని అనసూయ, ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్‌ప్రసాద్, ఏఈఈ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు, రైల్వే నిర్మాణాలకు కేటాయించిన భూములను మ్యుటేషన్ చేయాలి



రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా

కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త: తాలిపేరు, సీతారామా ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్, రైల్వేలైన్ నిర్మాణాలకు కేటాయించిన భూములను మ్యుటేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రాజెక్టులకు కేటాయించిన భూములు మ్యుటేషన్, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ, జీవో నంబర్ 76, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు లబ్దిదారుల ఎంపిక, నిర్మాణాల ప్రగతి, ప్రజావాణి ఫిర్యాదులు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ట్రాన్స్‌జెండర్లను నూతన ఓటర్లుగా నమోదు చేయాలని, వంద సంవత్సరాలు పైబడిన ఓటర్ల వివరాలను మండల, నియోజకవర్గాల వారీగా అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పుట్టిన తేదీ 1.1.1900గా నమోదైన వారి జాబితా ఆధారంగా ఫారం 8 ద్వారా సమాచారం సేకరించి ఆన్‌లైన్ పూర్తి చేయాలని అన్నారు. 1540 ఇళ్లు నిర్మాణం పూర్తి అయి ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయని, వాటికి లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు 311 పెండింగ్ ఉన్నాయని, వారం రోజుల్లో పరిష్కరించి నివేదికలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.



